



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 274 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 23-1 -2026 పేజీలు-8 | వెల: రూ. 5.00

# జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 15 మంది మావోయిస్టులు హతం..
- మృతుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు



సారండా

జార్ఖండ్‌లో సారండా అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 15 మంది మావోయిస్టులు చనిపోయారు. ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు పతిరామ్ మాంఝీ మరణించారు. ఆయనపై రూ.5 కోట్లు రివార్డు ఉంది. ఇంకా ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఆపరేషన్ పూర్తి అయిన తర్వాతే వివరాలను వెల్లడిస్తామని చెప్పారు. చైబాసాలోని కిరీబురు

-మిగతా 2 లో



## 27న అఖిల పక్షం సమావేశం

- 28 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు
- ఫిబ్రవరి 1న 2026-27 కేంద్ర బడ్జెట్ ప్రవేశం

న్యూఢిల్లీ

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యే ఒక రోజు ముందు అంటే ఈ నెల 27న అఖిల పక్ష సమావేశం జరగనుంది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం పార్లమెంట్ ఉభయ సభల ఫ్లోర్ లీడర్లతో ఈ అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. పార్లమెంటు ప్రధాన కమిటీ గదిలో ఈ సమావేశం జరగనుందని అధికారులు తెలిపారు. బడ్జెట్ సమావేశాలు ఈ నెల 28న ప్రారంభమై ఏప్రిల్ 2 వరకు రెండు దశల్లో జరుగుతాయి. మొదటి దశ జనవరి 28 నుండి ఫిబ్రవరి 13 వరకు, రెండో దశ మార్చి 9 నుండి ఏప్రిల్ 2 వరకు కొనసాగుతుంది. ఈ సమావేశాల్లో మొత్తం 30 సభా కార్యకలాపాలు జరిగే అవకాశం ఉంది. 2026-27 కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్నారు. 28న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లోక్ సభ, రాజ్యసభ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించడంతో బడ్జెట్ సమావేశాలు అధికారికంగా ప్రారంభమవుతాయి. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ముఖ్యమైన బిల్లులను తీసుకురానుంది.

-మిగతా 2 లో



రాష్ట్రానికి తిరిగొచ్చిన మంత్రులు, అధికారుల బృందం

## ముగిసిన దావోస్ పర్యటన

- జ్యూరిచ్ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి అక్కడి నుంచి అమెరికాకు పర్యటన
- వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మూడు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి 12 ముఖాముఖి సమావేశాం
- మంత్రులు,అధికారుల బృందం సందర్భాన్ని బట్టి వేర్వేరుగా పారిశ్రామికవేత్తలతో భేటీ
- చివరిరోజు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి

హైదరాబాద్ -జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)

స్విట్జర్లాండ్ దావోస్‌లో జరిగిన ప్రపంచ పారిశ్రామిక సదస్సు గురువారం ముగిసింది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు మూడు రోజుల ఈ సదస్సులో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఆవిష్కరించిన విజన్-2047 డాక్యుమెంట్ ను విస్తృత ప్రచారం కల్పించడంలో సీఎం నేతృత్వంలోని బృందం సక్సెస్ అయ్యింది. ఈ వేదికపై పలు సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తీకరణ చేశాయి. రాష్ట్ర ప్రభుత్వంతో పలు ఒప్పందాలు చేసుకున్నాయి.

-మిగతా 2 లో



## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

- బిల్లులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామి

హైదరాబాద్-జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాదు వారం వారం బిల్లు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్ది దారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు. జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో భట్టి విక్రమార్క పర్యటించారు. స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సంద్భంగా భట్టి మాట్లాడుతూ.. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు.

-మిగతా 2 లో



## ఉపాధి పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

- పేద ప్రజలంతా ఏకం కావాలి
- ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పిలుపు


న్యూఢిల్లీ

కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వీబీ-జీఆర్ఎంజీ చట్టానికి వ్యతిరేకంగా, ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు పేదలంతా ఐక్యంగా పోరాడాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపు నిచ్చారు. "మూడు నల్ల వ్యవసాయ చట్టాలను" తీసుకువచ్చినట్టే, ఎంజీఎన్ ఆర్ఈజీఏ ను రద్దు చేయడం కూడా మోడీ ప్రభుత్వ లక్ష్యాల్లో ఒకటని తెలిపారు. వీబీ-జీఆర్ఎంజీ చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని, ఇందుకు పేద ప్రజలంతా ఏకం కావాలని ఆయన కోరారు. గురువారం నాడిక్కడ జవహర్ భవన్‌లో నిర్వహించిన ఎంజీఎన్ఆర్ ఈజీఏ కార్మికుల జాతీయ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఎంజీఎన్ ఆర్ఈజీఏ అంటేనే పేదలకు హక్కులు కల్పించడమని అన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు ఉద్దేశానికే చరమగీతం పాడాలని ప్రధాని మోడీ కోరుకుంటున్నారని రాహుల్ విమర్శిం చారు. పేద ప్రజలందరికీ పని హక్కును ఎంజీఎన్ఆర్ఈజీఏ కల్పిస్తే, దాన్ని దెబ్బతీయడమే బీజేపీ,

-మిగతా 2 లో

## గాలి ద్వారా కరెంట్ సరఫరా!

- వైర్లు వాడకుండా ప్రసారం
- ఫిన్‌లాండ్ సైంటిస్టుల ఘనత



2 లో

## కేటీఆర్‌కు సిట్ నోటీసులు

నేడు 11 గంటలకు హాజరు కావాలని ఆదేశం

- ఫోన్‌ట్యాపింగ్ కేసులో మరో కీలక మలుపు
- బీఎన్ఎస్ సెక్షన్ 160 కింద కేటీఆర్‌కు నోటీసులు
- సిట్ అధికారులు నోటీసులు జారీ చేయడంతో ఆ పార్టీ వర్గాల్లో మరోసారి కలకలం



హైదరాబాద్ -జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సిట్ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి వచ్చి తమ ఎదుట హాజరు కావాలని బీఎన్ఎస్ సెక్షన్ 160 కింద కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. నందినగర్‌లోని కేటీఆర్ నివాసం లో సాయంత్రం 4 గంటలకు సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అందజేశారు.

-మిగతా 2 లో

## సింగరేణిపై కేంద్రం అజమాయిషీ లేదు

కల్వకుంట్ల కుటుంబ పెత్తనంతో ఆ బోర్డు నిర్వీర్యం



- కాంగ్రెస్ తప్పుడు విధానాలకు సైట్ విజిట్ సర్టిఫికేషన్ నిబంధన పరాకాష్ట
- నైనీ కోల్‌బ్లాక్‌పై సీబీఐ విచారణకు కాంగ్రెస్ సర్కారు అనుమతిస్తే పరిశీలిస్తాం : కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి

హైదరాబాద్-జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)


సింగరేణి సంస్థపై కేంద్ర ప్రభుత్వ అజమాయిషీ లేదని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో సీబీఐ అడుగు పెట్టేందుకు వీలులేదంటూ అసెంబ్లీ తీర్మానం చేసిందని తెలిపారు. ఇప్పటికైనా నైని కోల్‌బ్లాక్ విషయంలో అనుమతిస్తే తెలంగాణ రాష్ట్రంలో సీబీఐ అడుగుపెడుతుందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో సింగరేణి బోర్డును నిర్వీర్యం చేసి, ఆ తర్వాత కల్వకుంట్ల కుటుంబం

-మిగతా 2 లో

## లోయలో పడిన ఆర్మీ వాహనం

- 10 మంది సైనికులు మృతి
- జమ్మూకాశ్మీర్ దోడా జిల్లా ఖన్నీ టాప్ వద్ద ప్రమాదం
- ప్రమాదంపై లెఫ్టినెంట్ గవర్నర్, సీఎం ఒమర్ అబ్దుల్లా సంతాపం

2 లో



# జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

మొదటి తరువాయి

పోలీస్‌స్టేషన్ పరిధిలో సారండా అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. సారండా అటవీ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్, భద్రతా దళాలు కలిసి మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టాయి. ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారసపడ్డారని, ఈ క్రమంలో మావోలు కాల్పులు జరిపారని అధికారులు తెలిపారు. వెంటనే ప్రతిస్పందించిన భద్రతా బలగాలు మావోయిస్టులపై భీకర కాల్పులతో విరుచుకుపడ్డారు. ఈ ఘటనల్లో మావోయిస్టులకు భారీగానే నష్టం కలిగిందని పోలీసులు తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో సీనియర్ మావోయిస్టు కమాండర్ హతమైనట్టు తెలిసింది. అతనిపై రూ.50 లక్షల రూపాయల రివార్డు ఉందని సమాచారం. గురువారం ఉదయం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరిగినట్టు కొల్హాన్ డీఐజీ అనురంజన్ తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని మరిన్ని వివరాలను ఆపరేషన్ పూర్తి అయిన తర్వాత వెల్లడిస్తామని చెప్పారు. దట్టమైన అడవుల్లో మావోయిస్టులు దాక్కుని ఉన్నారని తెలిపారు. వారిని అంతమొందించడానికి అదనపు బలగాలను కూడా మోహరించినట్టు చెప్పారు. జార్ఖండ్‌ను మావోయిస్టు రహిత రాష్ట్రంగా మార్చడానికి అతిపెద్ద అడ్డంకి ఈ సారండా అటవీ ప్రాంతమే భద్రతాబలగాలు పేర్కొంటున్నాయి.

**దాదాపు 256 మంది మావోయిస్టులు మృతి!**

గతేడాది జనవరి నుంచి డిసెంబర్ మధ్య బస్తర్ డివిజన్‌లోని వివిధ జిల్లాల జరిగిన ఎన్‌కౌంటర్లలో దాదాపు 256 మంది మావోయిస్టులు చనిపోయినట్టు తెలుస్తోంది. దాదాపు 665 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఏకే 47, ఎల్ఎంజీ, ఐఎన్ఎస్ఏఎస్, ఎస్ఎల్ఆర్ వంటి ఆటోమెటిక్ ఆయుధాలు ఉన్నాయి. వీటితో పాటు అదనంగా 303 భర్మార్లు, బీజీఎల్ లాంచర్లు, సింగిల్ షాట్ రైఫిల్స్, కార్బైన్‌లతో సహా వివిధ రకాల ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. అయితే వీటిలో కొన్నింటిని ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి స్వాధీనం చేసుకోగా, మరికొన్నింటిని అడవి ప్రాంతం నుంచి పునరావాసం పొందిన మావోయిస్టుల నుంచి తీసుకున్నారు.

# 27న అఖిల పక్షం సమావేశం

మొదటి తరువాయి

జనవరి 27న జరిగే అఖిలపక్ష సమావేశం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ఎజెండాను నిర్దేశిస్తుందని, రాబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగేలా చూస్తుందని భావిస్తున్నారు.


# ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

మొదటి తరువాయి

ఓజా కళాకారుల కళ ఎంతో గొప్పది అని కొనియాడారు. కళాకారులను ఆదుకుంటాం అని అండగా ఉంటామని చెప్పాను. అందులో భాగంగా మీ ఓజా కళను కాడుకోవడం కోసం రుణాలు ఇచ్చే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహాలక్ష్మి ల్లాగా ఉన్నారు.. మహిళలకు ఇప్పటికే రూ.26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. మహిళల్ని కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే మేము డబ్బులు కడుతున్నామని తెలిపారు. నాడు వెయ్యి రూపాయలు లేని పరిస్థితిలో ఉన్న మహిళను నేడు బస్సులకు ఓనర్లను చేశాం.. చెప్పినట్టుగానే ధరణి తీసి భూ భారతి తెచ్చామని భట్టి తెలిపారు. కొమరం భీం ప్రాజెక్ట్ కెనాల్ కాలేదు అన్నారు.. వారికి ప్రపోజల్స్ పంపారు.. పనులు త్వరలో ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. దొడ్డు బియ్యం స్థానం లో సన్న బియ్యం ఇస్తున్నాం.. 96 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చాం. విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట, ప్రజా బాట పట్టారు. మీ సమస్యలు పరిష్కారం చేస్తారు. వారిని కలవండని గ్రామస్తులకు సూచించారు. 108 తరహాలో విద్యుత్ సమస్యల పైన 1912 ను సంప్రదించండి విద్యుత్ సమస్యలను పరిష్కారం చేస్తారని అన్నారు. మీ ప్రాంత సమస్య లను పరిష్కారం కోసం ఓ అంబులెన్స్ వస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

# గాలి ద్వారా కరెంట్ సరఫరా!

- వైర్లు వాడకుండా ప్రసారం
- ఫిన్‌లాండ్ సైంటిస్టుల ఘనత



**న్యూఢిల్లీ**

గతంలో వైర్లతో నడిచే ల్యాండ్‌లైన్ ఫోన్లు ఉండేవి. అనంతరం డిజిటల్ విప్లవంతో వైర్‌లెస్ టెక్నాలజీతో నడిచే మొబైల్స్ అందుబాటులోకి వచ్చాయి. దీంతో వైర్ల గొడవ లేకుండా పోయింది. ఇంటర్నెట్ విషయంలోనూ ఇదే సూత్రం పనిచేసింది. అయితే, విద్యుత్తు సరఫరాకు మాత్రం ఇప్పటికీ వైర్లమీదనే ఆధారపడే పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా దీనికి చెక్ పెడుతూ ఫిన్‌లాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ హెల్సింకీ, యూనివర్సిటీ ఆఫ్ ఔలు శాస్త్రవేత్తలు ప్రపంచంలోనే తొలిసారిగా గాలి ద్వారా కరెంటును సైప్లె చేశారు.

**ఎలా చేశారంటే??**

గాలి ద్వారా కరెంటును సరఫరా చేయడానికి తొలుత అల్ట్రాసానిక్ శబ్ద తరంగాలను, లేజర్లు, ప్రత్యేక రేడియో ఫ్రీక్వెన్సీని శాస్త్రవేత్తలు సిద్ధం చేసుకొన్నారు. అకోస్టిక్ వైర్‌గా (అదృశ్య వైరు) పిలిచే ఈ ప్రత్యేక ఛానల్ గుండా కరెంటును లక్షిత ప్రాంతానికి పంపించారు. విద్యుత్తును కాంతిగా మార్చి అనంతరం మళ్లీ విద్యుత్తుగా బట్వాడా చేయడంలో లేజర్లు కీలకంగా పని చేశాయని పరిశోధకులు తెలిపారు.

**తక్కువ మోతాదులో**

ఎలక్ట్రానిక్, స్మార్ట్ డివైజ్‌లు పనిచేయడానికి అవసరమయ్యే అత్యంత తక్కువ మోతాదు కలిగిన కరెంటును తాజా ప్రయోగంలో పంపించినట్టు పరిశోధకులు పేర్కొన్నారు. ఫ్లగ్స్, వైర్లు, కేబుల్స్‌ను ఏ మాత్రం వినియోగించలేదని గుర్తు చేశారు. ఎక్కువ స్థాయిలో కరెంటు సరఫరాకు మరిన్ని ప్రయోగాలు చేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.

# ముగిసిన దావోస్ పర్యటన

మొదటి తరువాయి

దావోస్ పర్యటన ముగియడంతో సీఎం రేవంత్‌రెడ్డి జ్యూరిచ్ వెళ్లి అక్కడి నుంచి అమెరికాకు వెళ్తారు. మంత్రుల బృందం దావోస్ నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైంది. దావోస్ లో రాష్ట్ర బృందం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ, తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నించింది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ), సుస్థిరాభివృద్ధి, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి పలు సంస్థలతో అవగాహనా ఒప్పందాలు చేసుకున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మూడు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి 12 ముఖాముఖి సమావేశాల్లో పాల్గొన్నారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అధికారుల బృందం సందర్భాన్ని బట్టి వేర్వేరుగా పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు.



**ఏఐ ఇన్నోవేషన్ హబ్**

తెలంగాణ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ఇన్నోవేషన్ హబ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు బ్రిటన్‌కు చెందిన ప్రముఖ విద్యా, పబ్లిషింగ్ సంస్థ పియర్సన్ రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. ఏఐ శిక్షణ, పాఠ్య ప్రణాళిక, లెర్నింగ్ కంటెంట్, అంచనా విధానాలు, అంతర్జాతీయ స్థాయి సర్టిఫికేషన్లలో పియర్సన్ సంస్థ తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అలాగే జార్జ్‌టౌన్ యూనివర్సిటీకి చెందిన ఏఐ కోల్యాబ్ సంస్థతో కూడా తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకుంది. ఆరోగ్య రంగంలో ఏఐ ఆధారిత పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్టార్టప్‌ల అభివృద్ధి కోసం దుబాయ్ మల్టీ కమోడిటీస్ సెంటర్ (డీఎమ్‌సీసీ) ఒప్పందం చేసుకుంది. రెండు దేశాల మార్కెట్లు, ఎకోసిస్టమ్‌లపై అవగాహన కల్పించడంతోపాటు, అంతర్జాతీయ సదస్సులు, కార్యక్రమాలు నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలిస్తారు.

**స్నైడర్ ఎలక్ట్రిక్ విస్తరణ**

ఇప్పటికే రాష్ట్రంలో పనిచేస్తున్న స్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా కంపెనీ శంషాబాద్, గాగిల్లాపూర్ ప్రాంతాల్లోని యూనిట్లను రూ.623 కోట్ల పెట్టుబడితో విస్తరించాలని నిర్ణయించింది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆ సంస్థ సీఈఓ దీపక్ శర్మ ఈ మేరకు ఆసక్తి వ్యక్తీకరణ చేశారు. వీరిద్దరూ రాష్ట్ర విద్యుత్‌రంగంలో వస్తున్న మార్పులు, విద్యుత్ నిల్వ ప్రాజెక్టులు, గ్రిడ్ ఆధునీకరణ, విద్యుత్ సామర్థ్యం పెంపు, ఇండిస్ట్రియల్ పార్కులు , పట్టణ మౌలిక వసతులు, డిజిటల్ విద్యుత్ నిర్వహణ వంటి పలు అంశాలపై చర్చించారు. ప్రస్తుతం స్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థకు రాష్ట్రంలో 38 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఉన్నాయి.

**100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్**

నెదర్లాండ్స్‌కు చెందిన యూపీసీ వోల్ట్ సంస్థ రాష్ట్రంలో రూ.5వేల కోట్ల వ్యయంతో వంద మెగావాట్ల ఏఐ డేటా సెంటర్‌ను నెలకొల్పేందుకు ముందుకు వచ్చింది. దీనివల్ల దాదాపు 4వేల మందికి ఉపాధి లభిస్తుందని ఆసంస్థ దావోస్‌లోని రాష్ట్ర బృందానికి ప్రణాళికలు వివరించింది. ఈ మేరకు ఆ సంస్థ సీఈఓ హాన్ డీ గ్రూట్, రినవబుల్ ఏపీపీసీ సహ వ్యవస్థాపకులు స్టీవెన్ జ్వాన్, ఇండియా సీఈఓ అలోక్ నిగమ్‌లు సీఎం సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారు.

**పునరుత్పాదక ఇంధనంలో ఐనాక్స్ గ్రూప్ ఆసక్తి**

సౌర, పవన విద్యుత్ ఉత్పత్తికి ఐనాక్స్ గ్రూప్ ఆసక్తి కనబర్చింది. ఆ సంస్థ డైరెక్టర్ దేవాంశ్ జైన్ రాష్ట్ర ప్రభుత్వ బృందంతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సోలార్ మాడ్యూల్స్, ఆధునిక, సుస్థిర తయారీ రంగాల్లో సహకార అవకాశాలపై చర్చించారు. తెలంగాణ ఎనర్జీ పాలసీ కింద అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

**వరల్డ్ ఎకనామిక్ ఫోరం మద్దతు**

దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జర్గెన్స్, సీ4ఐఆర్ నెట్‌వర్క్ కో ఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్ సీఎం రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్-2024 లక్ష్యాలను ప్రసంశించారు. ఏటా జులైలో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఫాలో-అప్ సమావేశం నిర్వహించాలనే ప్రతిపాదనను స్వాగతించారు. దానికి తమ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఉపాధి పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

మొదటి తరువాయి

మోడీ కోరిక అని తప్పుబట్టారు. "అవసరమైన వారికి పని కల్పించాలనేది ఆలోచన. ఈ చట్టాన్ని ప్రభుత్వంలోని మూడవ అంచె పంచాయతీ రాజ్‌తో అమలు చేయాలి. పేదలందరికీ ఎంజీఎన్ఆర్ఈజీఏ కింద పని చేసే హక్కు ఉంది. ప్రధాని మోడీ- బీజేపీ ఆ భావనను పూర్తిగా రద్దు చేయాలని కోరుకుంటున్నాయి" అని అన్నారు. "కొన్నేండ్ల క్రితం బీజేపీ మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చింది. దీని పేరుతో రైతులపై దాడి చేసింది. ఇప్పుడు కొత్త చట్టంతో వ్యవసాయ కార్మికులపై దాడి చేస్తోంది. అప్పుడు రైతులు, కార్మికులు అందరూ ఐక్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, ఆ నల్ల చట్టాలను రద్దు చేయించుకున్నాం. ఈ మూడు నల్ల వ్యవసాయ చట్టాలపై రైతులతో కలిసి వ్యవసాయ కార్మికులు, కార్మికులు కూడా పోరాడారు" అని రాహుల్‌గాంధీ గుర్తు చేశారు. కొత్త చట్టంతో, బీజేపీ పాలిత ప్రభుత్వాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత లభిస్తుందని, కేంద్రం పని, నిధుల కేటాయింపును నిర్ణయిస్తుందని అన్నారు. గతంలో కార్మికులు పొందే వాటిని, ఇప్పుడు కాంట్రాక్టర్లు, బ్యూరోక్రసీకి ఇచ్చారని విమర్శించారు. "వారు (బీజేపీ) ఆస్తులు కొంతమంది చేతుల్లో ఉండాలని కోరుకుంటున్నారు. తద్వారా పేద ప్రజలు అదానీ-అంబానీపై ఆధారపడతా రు. అదే వారి భారతదేశ నమూనా" అని ఆయన విమర్శించారు. రాజు ప్రతిదీ నిర్ణయించే భారతదేశాన్ని వారు కోరుకుంటున్నారని, రాజుల పాలనలా ఇండియాను మార్చాలని బీజేపీ అనుకుంటోందని ధ్వజమెత్తారు. రాజ్యాంగ, ప్రజాస్వామ్యం, ఓటు హక్కు భావనను అంతం చేయడమే బీజేపీ ఆలోచన అని విమర్శించారు. విక్షిత్ భారత్ రోజ్ గార్ అజీవిక మిషన్ (గ్రామీణ్) (వీబీ-జీఆర్ఎంజీ) చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, ఎంజీఎన్ఆర్ఈజీఏ హక్కుల ఆధారిత చట్టంగా దాని అసలు రూపంలో పునరుద్ధరించాలని, పని చేసే హక్కు, పంచాయతీల అధికారాలపై దాడిని ఆపాలని డిమాండ్ చేశారు పేద ప్రజల పని హక్కును కేంద్రం హరిస్తూ, ఆధునిక భారత్‌ను విచ్ఛిన్నం చేయాలని కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. కేంద్రాన్ని అడ్డుకునేందుకు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న ప్రతిఒక్కరూ ఐక్యంగా నిలబడినప్పుడే కేంద్రం వెనక్కి తగ్గుతుందన్నారు. కేంద్రం తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని వెనక్కి తీసుకుని ఎంజీఎన్ఆర్ఈజీఏను పునరుద్ధరించే వరకూ తాము పోరాడతామని హెచ్చరించారు. దీనిపై పార్లమెంటు బడ్జెటా సమావేశాల్లోనూ పోరాటం సాగిస్తామని తెలిపారు. ఈ సదస్సులో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. మరోపక్క మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) రద్దుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ జనవరి 10న 45 రోజుల దేశవ్యాప్త ప్రచారాన్ని 'ఎంజీఎన్ఆర్ఈజీఏ బచావో సంగ్రామ్'ను ప్రారంభించింది.

# సింగరేణిపై కేంద్రం అజమాయిషీ లేదు

మొదటి తరువాయి

పెత్తనం చేసిందని విమర్శించారు. సింగరేణి బొగ్గుబావులను బీఆర్ఎస్ సర్కారు 12 ప్రయివేట్ కంపెనీలకు అప్పగించిం దన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనూ, ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనూ సింగరేణి విషయంలో కేంద్రం జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ సింగరేణి రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. లాభాల్లో ఉన్న సింగరేణి రాష్ట్రం ఏర్పడిన తర్వాత క్రమంగా సమస్యల్లో చిక్కుకుందని చెప్పారు. ఈ సంస్థలో తెలంగాణ రాష్ట్రానికి 51 శాతం, కేంద్రానికి 49 శాతం వాటా ఉన్నప్పటికీ ఎన్నో ఏండ్లుగా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉందనీ, ఎలాంటి ప్రత్యక్ష జోక్యం ఉండదని చెప్పారు. 'సింగరేణి బోర్డులో కేంద్ర నుంచి ముగ్గురు డైరెక్టర్లు, రాష్ట్రం నుంచి ఏడుగురు ఉంటారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఏర్పడిన వర్కింగ్ సిస్టమ్ ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏడుగురు, కేంద్రం నుంచి ఇద్దరు, వెస్టర్న్ కోల్ ఫీల్డ్ నుంచి ఒకరు కలిపి మొత్తం 10 మంది డైరెక్టర్లతో సింగరేణి బోర్డు పని చేస్తుంది' అని అన్నారు. అన్ని నిర్ణయాలను బోర్డు పరిధిలోనే తీసుకుంటారని గుర్తు చేశారు. అందుకు సంబంధించిన ప్రతి సమాచారం కేంద్రానికి ఉండదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కాకుండా రెండేండ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కూడా సింగరేణిపై ఆర్థిక విధ్వంసం కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసి, ఖర్చు తగ్గింపుపై నివేదిక సిద్ధం చేయించిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం పూర్తిగా సింగరేణిపై అజమాయిషీ చేసిందని విమర్శించారు. టెండర్ల నుంచి చిన్న కాంట్రాక్టుల వరకు ప్రతి చోటా కేసీఆర్ కుటుంబ ఆదేశాలే అమలయ్యాయని ఆరోపించారు. మైనింగ్ జరిగే ప్రాంతాల్లో పరిసర ప్రాంతాల అభివృద్ధికి డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ఉంటుందనీ, సుమారు రూ.1500 కోట్ల నిధులు ఇప్పటికీ సంబంధిత జిల్లాలకు చేరలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఇన్‌చార్జి సీఎండీలతోనే కాలం గడుపుతూ, ఫుల్ టైం సీఎండీలను నియమించలేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో కూడా టెండర్లు పిలిచి, ఆఫర్లు వచ్చిన తర్వాత మధ్యలోనే రద్దు చేసిందని విమర్శించారు. మైనింగ్ చేయలేమంటూ సింగరేణితో బీఆర్ఎస్ సర్కారు లేఖ రాయించిందని గుర్తు చేశారు. టెండర్లలో సాధారణంగా 'సైట్ విజిట్ సర్టిఫికెట్' సెల్ఫ్ డిక్లరేషన్ రూపంలో ఉంటుందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టు అథారిటీ సర్టిఫికెట్ తప్పనిసరి చేసిందని వివరించారు.

# కేటీఆర్‌కు సిట్ నోటీసులు

మొదటి తరువాయి

ఈ నోటీసును బీఆర్ఎస్ లీగల్ సెల్ ఇంచార్జ్ సోమ భరత్ అందుకున్నారు. తాజాగా కేటీఆర్‌కు ఫోన్‌ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు నోటీసులు జారీ చేయడంతో ఆ పార్టీ వర్గాల్లో మరోసారి కలకలం రేగింది. రెండ్రోజుల క్రితమే బీఆర్ఎస్ కీలక నాయకుల్లో ఒకరైన హరీశ్‌రావును ఇదే కేసులో సిట్ అధికారులు ఏడు గంటల పాటు విచారించిన విషయం తెలిసిందే. తాజాగా కేటీఆర్‌ను పిలవడంతో ఈ కేసు లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయోనన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం సాగిన కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మునిసిపల్, ఐటీ వ్యవహారాల శాఖ మంత్రిగా ఉన్నారు. కాగా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, ఐ న్యూస్ ఛానెల్ సీఈఓ శ్రవణ్‌రావుతో పాటు ఈ కేసులో ఇప్పటికే అరెస్టై బెయిల్‌పై విడుదలైన పోలీసు అధికారులు ప్రణీత్‌రావు, తిరుపతన్న, బుజంగరావు, రాధాకిషన్‌రావుల విచారణ లో ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించి వెల్లడించిన అంశాలను ముందు ఉంచుకొని కేటీఆర్‌ను సిట్ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉందని తెలిసింది. కాగా కేటీఆర్‌ను ప్రశ్నించే సందర్భాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయం తో పాటు పరిసర ప్రాంతాల్లో పోలీసు అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేశారు. కేటీఆర్‌ను విచారించే విషయమై సిట్ అధిపతి, నగర పోలీసు కమిషనర్ వి.సి సజ్జనార్ తమ విచారణ బృందంలోని అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ విచారణలో తమ టీంలోని ఏయే అధికారులు పాల్గొనాలన్న విషయమై శుక్రవారం ఉదయం నిర్ణయం తీసుకుంటారని తెలిసింది.

# లోయలో పడిన ఆర్మీ వాహనం

**10 మంది సైనికులు మృతి**
**జమ్మూకాశ్మీర్ దోడా జిల్లా ఖన్నీ టాప్ వద్ద ప్రమాదం**
**ప్రమాదంపై లెఫ్టినెంట్ గవర్నర్, సీఎం ఒమర్ అబ్దుల్లా సంతాపం**

**దోడా:** జమ్మూకాశ్మీర్ దోడా జిల్లాలో ఓ ఆర్మీ వాహనం లోయలో పడి 10మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు గాయపడ్డారు. భదర్వ-చంబా అంతర్రాష్ట్ర రహదారిలోని ఖన్నీ టాప్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఆర్మీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం అదుపు తప్పి 200 అడుగుల లోతు ఉన్న లోయలో పడింది. ప్రమాద సమాచారం అందుకున్న ఆర్మీ సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయపడిన వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం వీరిని ఉధంపూర్ మిలిటరీ ఆస్పత్రికి తరలించినట్టు చెప్పారు. ప్రమాద సమయంలో వాహనంలో 17 మంది సైనికులు ఉన్నారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. మంచు ఎక్కువగా కురుస్తుండటంతో రోడ్డును అంచనా వేయలేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నట్టు అధికారులు భావిస్తున్నారు.

# త్వరలో అందుబాటులోకి డ్వాక్రా మహిళా భవనాలు

**షాద్‌నగర్, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మహిళా సంఘాలకు సొంత భవనాల కల నెరవేరబోతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా మహిళా స్వయం సహాయక సంఘాలు ఎన్నో విజయాలు సాధిస్తున్నప్పటికీ, సమావేశాలు నిర్వహించుకునే స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధతో ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 70 మహిళా సంఘాలకు పక్కా భవనాలను నిర్మించేందుకు



ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఏప్రిల్‌మే నెలల్లోనే ఈ భవనాలు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. మొత్తం 7 కోట్ల రూపాయల వ్యయంతో ఈ భవనాలు నిర్మించబడనున్నాయని ఎమ్మెల్యే వివరించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని 157 గ్రామపంచాయతీలలో మహిళలు తరచూ భవనాల లేమి గురించి ఫిర్యాదు చేస్తున్నారని, ఆ విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ముఖ్యంగా కొత్తగా ఏర్పడిన చౌదరిగూడ మండలానికి 22 డ్వాక్రా మహిళా సంఘ భవనాలు, ఫరూక్‌నగర్ మండలానికి 17, కేశంపేట మండలానికి 11, కొందుర్గు మండలానికి 9 భవనాలు మంజూరు చేసినట్లు తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఈ నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చెన్నయ్య ముదిరాజ్, రఘునాయక్, సీనియర్ నాయకులు అగనూరి బసవేశ్వర్, సర్వర్ పాషా, పురుషోత్తం రెడ్డి, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# నూతన ముఫ్తి గా సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి ఎంపిక

**దేవరకొండ జనవరి 22.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**

దేవరకొండ నియోజకవర్గ ముస్లిం మత పెద్ద గా, నూతన ముఫ్తి గా ఖాతీబ్ - ఏ - ఈదెన్ గా,ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ దేవరకొండ ఈద్గా కమిటీ ఎంపిక చేశారు. ఈ నెల 18 న స్థానిక మక్కా మస్జీద్ లో జరిగిన ఈద్గా కమిటీ సమావేశంలో ప్రజల అభిష్టం మేరకు ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి పేరును ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ ప్రతిపాదించారు. దీనితో కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం పలికారు. ప్రజల అభిష్టం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని వారు తెలిపారు స్వర్గస్తులైన దేవరకొండ ముఫ్తి హాజ్రత్ మహ్మద్ జావీద్ హుస్సేన్ ఖాస్మి రహ్మతుల్లా అలైహి యొక్క పూర్తి బాధ్యతలు, సేవలు ఇక నుండి ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నిర్వహిస్తారని పేర్కొన్నారు. రంజాన్, బక్రీద్ వేళా ఈద్గా లో జరిగే ప్రత్యేక ప్రార్థనలకు నూతన ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి సారథ్యం వహిస్తారన్నారనీ తెలిపారు. అనంతరం ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ ఈద్గా కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పూలమాలతో శాలువాలతో సత్కరించి





శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రహత్ అలీ, అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జావీద్ అలీ, జనరల్ సెక్రటరీ యండి ఇలియాస్ పటేల్, ఉపాధ్యక్షులు జాఫర్ ఖాన్, యండి షబ్బీర్, సెక్రటరీ ఇలియాస్ బాబా, జాయింట్ సెక్రటరీలు ఖైసర్, అఫ్రోజ్, సహాయ కార్యదర్శులు ముజీబ్, సయ్యద్ అజీజ్, సభ్యులు ఖుద్రతుల్లాహ్, సయ్యద్ దస్తగిర్, యండి సలీమ్, హమీద్, షకీల్, ఖాజ, షఫి, మంజూర్, అడ్వైజరీ కమిటీ సభ్యులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**గజ్వేల్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**





బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గురువారం గజ్వేల్ మున్సిపల్ 9వ వార్డు పరిధిలోని వేములఘాట్, లింగరాజుపల్లి గ్రామాల్లో పార్టీ అధ్యక్షుడు కనకయ్య చేతుల మీదుగా పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ, "ఎన్నికల్లో రాజకీయపరంగా ఎలాంటి భేదాలు లేకుండా కార్యకర్తలు, నాయకులు ఒకే మాట మీద నిలబడి బీఆర్ఎస్ పార్టీకి అధిక మెజార్టీని సాధించి, మన నియోజకవర్గం తరపున కెసిఆర్‌కు కానుకగా ఇవ్వాలి" అని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని, పార్టీ పెద్దలు ఎల్లప్పుడూ కార్యకర్తలకు మద్దతుగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం గజ్వేల్‌లోని శోభ గార్డెన్‌లో సమావేశం జరిగింది. 9వ వార్డు వేములఘాట్, లింగరాజుపల్లి గ్రామాల నుండి సుమారు 100200 మంది కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లం, ఉప సర్పంచ్ బాలకిషన్, మాజీ అధ్యక్షులు కనక గౌడ్, చంద్రారెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానికులకే ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ – శ్రీకాంత్ యాదవ్

**హుస్నాబాద్ జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



ఎల్కతుర్తి మండలంలోని సూరారం శివారులో ఏర్పాటు చేస్తున్న రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్‌లో స్థానిక యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని బీజేపీ మండల అధ్యక్షులు మంతూర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రిలయన్స్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ స్థాపన హర్షణీయమైన విషయమే అయినా, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న స్థానిక యువతను విస్మరించరాదని స్పష్టం చేశారు. వారి విద్యార్హతలు, నైపుణ్యాలను బట్టి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత కంపెనీ యాజమాన్యంపై ఉందని పేర్కొన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ కూడా ఈ విషయంలో చొరవ తీసుకొని కంపెనీ యాజమాన్యంతో చర్చించి, స్థానిక మండలానికి చెందిన యువతకు ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు కల్పించేలా కృషి చేయాలని ఆయన కోరారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే పరిశ్రమల స్థాపనకు ప్రజల మద్దతు మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల సీనియర్ నాయకులు, మండల మోర్చాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నేదునూరి మాట

### ఆడపిల్లను చదివిద్దాం
# ప్రగతిని సాధిద్దాం

ఆడపిల్లను బతుక నిద్దాం
ఆడపిల్లను చదువనిద్దాం
ఆడపిల్లను ఎదగనిద్దాం
ఆడపిల్ల చదువే సమాజానికి
వెలుగు దివ్వె
ఆడపిల్లను చదివిద్దాం
ప్రపంచాన్ని జయిద్ధాం

ఆడపిల్ల అడుగులో ఉంది
అలుపెరుగని ప్రగతి
ఆడపిల్ల ఆలోచనల్లో ఉంది
ఉజ్వల భవిష్యత్తు

బాలికల పట్ల వివక్ష వద్దు
మహిళా సాధికారితే హద్దు
లింగ వివక్షను అడ్డుకుందాం
భ్రూణ హత్యలు నిరోధిద్ధాం
బాల్య వివాహాలు లైంగిక
వేదింపులు గృహ హింస
నుండి విముక్తి కల్పిద్ధాం

అక్రమ రవాణా లైంగిక వివక్ష
బాల కార్మికవ్యవస్థ నిర్మూలన
బాలికల సంక్షేమంతో లింగ
సమానత్వాన్ని సాధించాలి

విద్యాభివృద్ధిలో ఆడపిల్లల
సామాజిక భాగస్వామ్యాన్ని
పెంచాలి బాలికల భద్రత
బాలురుతో పాటు బాలికలకు
సమాన హక్కులు స్వేచ్ఛ
రక్షణ కల్పించాలి

ఆడపిల్ల విద్యతో వెలిగిపోతూ
రేపటి ప్రపంచాన్ని నిర్మిస్తుంది
బాలికా రక్షణే దేశ రక్షణ
బాలిక శక్తి దేశ ప్రగతికిశక్తి

ఆడపిల్ల అంటే "ఆడపిల్లనే"
సంస్కృతివద్దు అన్ని రంగాల్లో
ప్రోత్సాహించడమే హద్దు

ఆడపిల్లల మనుగడే
మానవ మనుగడ
అభివృద్ధిలో ఆడపిల్లల
భాగస్వామ్యాన్ని
ప్రోత్సహిద్దాం
సామాజిక ఆర్థిక లింగ
అసమానతలు తొలగిద్దాం
ఆడపిల్లలను రక్షిద్దాం

భ్రూణ హత్యలు బాల్య వివాహాలు
గృహహింస శారీరక మానసిక
వేదింపుల నుండి ఆడపిల్లలకు
భద్రత కల్పించాలి

లింగ సమానత్వానికై ఉద్యమిద్దాం
మహిళావిద్యనైపుణ్యాభివృద్ధి
డిజిటల్ టెక్నాలజీ ఉచిత
ఒకేషనల్ విద్యా కోర్సులతో
బాలికలకు ఉపాధి ఆర్థిక భద్రత
కల్పిద్దాం ఆత్మగౌరవాన్ని పెంచుదాం

బాలికల సామాజిక ఆర్థిక రాజకీయ స్థాయిని పెంచుదాం
మహిళా సాధికారత సాధిద్దాం

బాలికను రక్షించాల్సిన బలహీన
.వ్యక్తిగా కాకుండా సమాన
హక్కులున్న స్వతంత్ర వ్యక్తిగా
చూడగలిగిన రోజే నిజమైన
మార్పు వస్తుంది అప్పుడే
బాలికా వికాసం వర్ధిల్లుతుంది

బాలికల పోరాటంలో బాలిక
ఒంటరి కాకూడదు కుటుంబం
సమాజం ప్రభుత్వంఆమెకు
అండగా నిలవాలి

బాలిక బలంగా నిలబడితేనే
దేశం బలంగా నిలుస్తుంది

ఆడపిల్లను బతుకనిద్దాం ఆడపిల్లను చదవనిద్దాం ఆడపిల్లను ఎదిగనిద్దాం.

ఆడపిల్ల సృష్టికి మూలం
స్నేహానికి రూపం ఆడపిల్లను రక్షిద్దాం
ఆడపిల్ల అంటే అభల కాదు సబల
కరుణకలిగితే మమత
కన్నెర్ర చేస్తే అపర కాళిక
ఆంక్షల సంకెళ్లు తెంచుకు రావాలి
స్వేచ్ఛ వాయువును పిలుస్తూ
ఎదగాలి
అమ్మాయిలను ఆదరిద్దాం బాలికల భవితకు బంగారు బాటలు వేద్దాం

(జనవరి24 జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా)

**నేదునూరి కనకయ్య**
రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం
తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
మాజీ కరెస్పాండెంట్ జస్టిస్
కుమారయ్య లా కాలేజీ
కరీంనగర్
(ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్
జస్టిస్ జస్టిస్ కుమారయ్య 1969 – 1971)
కరీంనగర్
9440245771



# ఘనంగా నీలగిరి ఎక్స్‌ప్రెస్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

గ్రామీణ ప్రాంతాల్లో విశ్వసనీయత సాధించిన పత్రిక: గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్





**ఎలిగేడు, జనవరి 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నీలగిరి ఎక్స్ప్రెస్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ గురువారం సుల్తానాబాద్‌లోని తన నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొద్ది కాలంలోనే నీలగిరి ఎక్స్ ప్రెస్ దినపత్రిక గ్రామీణ ప్రాంతాల్లో విశేషమైన గుర్తింపు సంపాదించుకుందని ప్రశంసించారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందిస్తూ, ప్రభుత్వంప్రజల మధ్య వారధిగా పత్రిక కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రజా సమస్యలను ప్రాధాన్యతతో వెలుగులోకి తీసుకొస్తూ, నిష్పక్షపాత కథనాలతో ముందుకు సాగుతున్న నీలగిరి ఎక్స్ప్రెస్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అలాగే నీలగిరి ఎక్స్ప్రెస్ యాజమాన్యానికి, విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు రిపోర్టర్ తాటిపల్లి సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమ్మక్క సారలమ్మ జాతర సందడి





**ఎలిగేడు, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మొక్కులు ఆలకించి కోరికలు తీర్చే వనదేవతలైన సమ్మక్కసారలమ్మల జాతర సందడి ఎలిగేడు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రారంభమైంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతరలో భాగంగా ప్రతి ఇంటిలో అమ్మవార్లను కొలవడం ఆచారంగా కొనసాగుతోంది. భక్తులు తమ కోరికలు తీరినందుకు కృతజ్ఞతగా నిలువెత్తు బంగారం (బెల్లం), పసుపు, కుంకుమ, వస్త్రాలను సమర్పిస్తున్నారు. అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి నిలువెత్తు తూకం వేసిన బంగారాన్ని (బెల్లం) ప్రజలకు పంచిపెట్టడం భక్తుల అపారమైన విశ్వాసానికి నిదర్శనం. ఇంటిల్లిపాది బంధుమిత్రులతో కలిసి సమ్మక్కసారలమ్మలను ఇంటిలో కొలుచుకున్న తర్వాత గ్రామాల్లోని గద్దెల వద్దకు కుటుంబ సమేతంగా చేరుకొని మొక్కులు చెల్లించుకుంటారు. మళ్లీ రెండు సంవత్సరాల పాటు అందరిని చల్లగా చూడాలని భక్తులు ప్రార్థిస్తున్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు 10 లక్షల నిధులు



**ఎలిగేడు, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు లాలపల్లె గ్రామాలకు సంబంధించిన పెళ్లిపోరు గుట్ట వద్ద జరిగే సమ్మక్కసారలమ్మ జాతర నిర్వాహణకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు 10 లక్షల నిధులు కేటాయించారు. జాతర కమిటీ అధ్యక్షుడు సాగర్ మాట్లాడుతూ, ఈ నిధులను సమ్మక్కసారలమ్మ గద్దెల చుట్టూ ఫ్లోరింగ్ పనులు, పలు మౌలిక వసతుల కల్పనకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే నిధులతో ప్రారంభమైన పనులను వివిధ గ్రామాల సర్పంచులు పరిశీలించి, నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కప్పల ప్రవీణ్, ఏలేటి వెంకట్ రెడ్డి, రంగులత శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, జాతర కమిటీ ఉపాధ్యక్షుడు అడ్డగుంట రవి గౌడ్, కోశాధికారి కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ గుడుగుల మహేందర్, వార్డు సభ్యుడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ.





**నిడమనూర్ జనవరి 22. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ హెచ్చరించారు. గురువారం పెండింగ్ వేతనాల కోసం నిడమనూరు ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్స్ ను ఎన్నికల్లో కొత్తగా గెలిచిన సర్పంచులు తమకు నచ్చని వారిని తొలగిస్తామని వేధింపులకు గురి చేస్తున్నారని వీటిని ఆపే విధంగా జిల్లా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న పంచాయతీ కార్యదర్శులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నిడమనూర్ మండలంలో గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. సంవత్సరాల తరబడి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాల్సిన సర్పంచులే గెలవగానే తొలగిస్తామని వేధించడం బెదిరించడం ఏరకమైన న్యాయమని ప్రశ్నించారు. సర్పంచులు పంచాయితీ పాలన ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. ఇప్పటికే కొన్ని మండలాలలో అనేక గ్రామపంచాయతీలో ఇలాంటి ఘటనలు యూనియన్ దృష్టికి వచ్చాయని దీని నివారించడం కోసం జిల్లా కలెక్టర్ మరియు డిపిఓ కార్మికులను తొలగించకుండా వేధించకుండా సర్కులర్ ద్వారా తగిన ఆదేశాలను జారీ చేయాలని లేకపోతే ఈ నెల 27న కలెక్టరేట్ ధర్నా అప్పటికి స్పందించకపోతే నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, సిఐటియు మండల కన్వీనర్ కోమాండ్ల గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరు కోటేష్, ఆకారపు నరేష్, నల్లబోతు సోమయ్య మల్లి కంటి చంద్రశేఖర్, వెంపటి మహేష్, క్రాంతి, సత్యనారాయణ, ఇంజమూరి ఉదయ్, పోలేకోటి, శేఖర్, కొండేటి వంశీ, పోలేపల్లికృష్ణ, వెంకటమ్మ, సైదమ్మ, మేరమ్మ, రాములు, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల అభివృద్ధి కొత్త దశలోకి విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన.


ఎమ్మెల్యే బాలు నాయక్ .





**దేవరకొండ జనవరి 22. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండమండలంలోని ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పిఎం డిఏజేజియుఏ నిధుల నుండి మంజురు అయిన రూ. 02 (రెండు )కోట్లతో అదనపు తరగతి గదులు నిర్మాణానికి, రూ. 80 లక్షలతో బోధన సిబ్బంది కోసం ప్రత్యేక గదుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాలు నాయక్, అధికారులు , ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా అదనపు తరగతి గదులను నిర్మిస్తున్నామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. తరగతి గదుల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. దశల వారీగా అన్ని పాఠశాలలు అభివృద్ధి చేయడం జరుగుతుందని, విద్యార్థులు ఏకాగ్రతతో నిశ్చింతగా చదువులు కొనసాగించేందుకు అవసరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు.
ముఖ్యమంత్రి పేదలందరికీ మెరుగైన విద్య అందించడమే లక్ష్యంగా విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ లక్ష్య సాధన దిశగా చదువుల్లో రాణించాలన్నారు. గిరిజనులకు సమగ్రాభివృద్ధి కల్పించడం, పేదల సొంతింటి కలను నెరవేర్చడం, వారి పిల్లలకు నాణ్యమైన అంతర్జాతీయ ప్రమాణాల విద్య అందించడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అసాధ్యం అన్నది సాధ్యం చేసి చూపడమే మా ప్రభుత్వ లక్ష్యం. పేద, మధ్యతరగతి మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఎంతటి భారాన్నైనా మోసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రుణాలతో పాటు శిక్షణ అందించి, మహిళలను చిన్నమధ్య తరహా పరిశ్రమల వైపు నడిపిస్తూ వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం. క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సుల లీజులు, పెట్రోల్ బంకుల యాజమాన్యం మహిళా సంఘాలకే అప్పగించాం. ఇందిరా మహిళా డెయిరీలో మహిళలే వాటాదారులు. పాలు నుంచి అనుబంధ ఉత్పత్తుల వరకు అన్ని కార్యకలాపాలు మహిళల చేతులలోనే. అనంతరం పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణి చేశారు. దేవరకొండ నియోజక వర్గంలో 149 గ్రామంలో 14.90 కోట్ల రూపాయలతో విఓబిల్డింగ్ మంజూరు కాగా త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. అనంతరం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యానగర్ వైపు...తాళ్ల రవీందర్ చూపు..



**ఆమనగల్లు, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆయన ఉన్నత విద్యను అభ్యసించిన విద్యావంతుడు. ప్రజా సమస్యలపై మంచిపట్టున్న నాయకుడు. సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కరించే తత్వం ఆయనది. గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి కట్టబెట్టింది. ఆమనగల్లు మండల పరిధిలో సంకటోని పల్లి గ్రామానికి చెందిన తాళ్ల రవీందర్ ఉన్నత విద్యను అభ్యసించాడు. తనకున్న మక్కువతో రాజకీయంలోకి ప్రవేశించాడు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో తొమ్మిదో వార్డు విద్యానగర్ కాలనీ కౌన్సిలర్ గా టికెట్ ఆశిస్తున్నాడు. గతంలో సంకటోనిపల్లి గ్రామంలో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మంచినీటి సరఫరా, అండర్ డ్రైనేజీ, మరమ్మత్తుల పనులు చేస్తూ, నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తూ వస్తున్నాడు. రిజర్వేషన్ అనుకూలించచక విద్యానగర్ వార్డు వైపు టికెట్ కోసం ముమ్మర ప్రయత్నం చేస్తున్నాడు. రవీందర్ కు ఎమ్మెల్యే అండగా ఉండడం కూడా ఒక అదృష్టంగా భావించాలి. అభివృద్ధికి మారుపేరు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అని, ప్రజా సమస్యల విషయంలో తాళ్ల రవీందర్ చేసిన పోరాటం అలుపెరగనిది అని ప్రజల నమ్మకం. అదేవిధంగా ఆమనగల్లు మున్సిపాలిటీలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 9 వ వార్డు కు రూ. 1.95 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. మొదట విడతగా అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, అంతర్గత రహదారులపై దృష్టి సారించింది. అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిది మొదటి స్థానమని, మున్సిపల్ శాఖ నుండి అభివృద్ధికి మరికొన్ని నిధులు మంజూరు అయ్యాయని రాబోవు ఐదు సంవత్సరాలలో ఆదర్శమైన కాలనీగా గుర్తింపు తీసుకువచ్చి, అభివృద్ధి పథంలో నడిపిస్తామని కాంగ్రెస్ పార్టీ ఆశావాది రవీందర్ పేర్కొంటున్నాడు. ఏదీ ఏమైనా మున్సిపల్ ఎన్నికలలో 9వ వార్డు ఓటర్లు ఎవరినీ పట్టం కడతారు వేచి చూద్దాం.

# శేరిపల్లి పెద్దతండలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు



**దేవరకొండ, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దేవరకొండ మండల పరిధిలోని శేరిపల్లి పెద్దతండ అంగన్వాడి కేంద్రంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. బాల్యవివాహాలు, అక్రమ దత్తత, మాదకద్రవ్యాల వినియోగం, బాలలపై లైంగిక వేధింపులు వంటి సమస్యలను అరికట్టేందుకు ఈ కమిటీని గ్రామస్థాయిలో ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. సర్పంచ్ బావుసింగ్ మాట్లాడుతూ, "బాల్యవివాహాలు, అక్రమ దత్తత వంటి సమస్యలు ఎదురైనప్పుడు గ్రామస్థాయి ప్రజలంతా కలిసికట్టుగా పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. సూపర్వైజర్ చిట్టెమ్మ మాట్లాడుతూ, కుటుంబ పరిస్థితుల కారణంగా చదువు మానివేసే బాలికలు బాల్యవివాహాలకు గురయ్యే అవకాశముందని, అలాంటి కుటుంబాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. లింగ వివక్షత లేకుండా పిల్లలకు ఉన్నత విద్య అందించాలనీ, బాలల హక్కులపై చట్టాల అవగాహన పెంపొందించుకోవాలని, ప్రతి గ్రామ సభలో పిల్లల సమస్యలపై చర్చ జరగాలని ఆమె పేర్కొన్నారు. ఆరేళ్లకు పైబడిన ప్రతి బాలుడు బడికి వెళ్లేలా చూడాలని, చదువు మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి బడిలో చేర్పించాలని సూచించారు. బాలలపై లైంగిక వేధింపులు, హక్కుల ఉల్లంఘనలు జరిగిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా పోలీస్ హెల్ప్‌లైన్ 100 కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అక్రమ రవాణా, బాల్యవివాహాలు, శిశు విక్రయాలు జరిగితే శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, స్కూల్ టీచర్ సామ్రాజ్యం, ఏఎన్ఎం సావిత్రి, అంగన్వాడి టీచర్లు శాంతాబాయి, పద్మ, సునీత, ఆశా వర్కర్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా బాటలో విద్యుత్ సమస్యల పరిష్కారం



**ఎలిగేడు, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ సంపత్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం ర్యాకల్ దేవ్‌పల్లి గ్రామంలో విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ సంపత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "వినియోగదారులు, రైతులు గ్రామీణ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను 1912 నంబర్‌కు ఫోన్ చేస్తే తక్షణమే పరిష్కారం జరుగుతుంది. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల రమాదేవి, ఉప సర్పంచ్ బోడిగి శివకృష్ణ గౌడ్, వార్డ్ సభ్యులు ఎం. భాస్కర్, ఏ.ఎల్.ఎం. లక్ష్మణ్, జిపి కార్యదర్శి డాక్టర్ హరిబాబు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్రాబాద్ ఫారెస్ట్ వాచర్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా






**అమ్రాబాద్ ,జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి చెందిన ఫారెస్ట్ వాచర్ దాసరి శ్రీనివాసులు విధి నిర్వహణలో గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం తరపున 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబానికి అన్ని రకాల సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ రేవంత్ చంద్ర, కాంగ్రెస్ నాయకులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, అమ్రాబాద్ సర్పంచ్ జిగర్లకోటయ్య, మాజీ ఎంపీటీసీ దాసరి శ్రీనివాసులు, బొంత జగన్, కోరే రేనయ్యతో పాటు సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్డీటీ ఆసుపత్రిని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ



**అమ్రాబాద్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలోని ఆర్డీటీ (రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్) ఆసుపత్రిని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్న సేవలు అభినందనీయం అని పేర్కొన్నారు. ఆసుపత్రి సేవలపై రోగులను అడిగి తెలుసుకుని, వైద్యం, విద్య, గృహ నిర్మాణం వంటి విభాగాల్లో ఆర్డీటీ చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ సేవలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మన్ననూర్ సర్పంచ్ విస్లావత్ మంజుల, మాజీ ఎంపీటీసీ దాసరి శ్రీనివాసులు, మేరాజ్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆర్డీటీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్ చేసిన వారికి ప్రత్యేక శిక్ష



**పెద్దపల్లి, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన నలుగురు వ్యక్తులు కాచాపూర్ గ్రామానికి చెందిన తీగల అజయ్, చందపల్లి కి చెందిన పర్శ తిరుపతి, చిన్నకల్వల కు చెందిన మెరుగు సతీష్, ఖిలవనపర్తి కి చెందిన తలారి రాహుల్ గౌరవ కోర్టు ముందు హాజరయ్యారు. న్యాయమూర్తి మంజుల గారు వారికి రూ. 500/- జరిమానా విధించడంతో పాటు, రెండు రోజుల పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. తీర్పు ప్రకారం ఈరోజు పెద్దపల్లి పట్టణంలోని కమాన్, బస్టాండ్ కూడలిలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సమక్షంలో వారు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పనులు నిర్వహించారు. ఈ చర్యతో మద్యం మత్తులో డ్రైవింగ్ చేసే వారికి కేవలం జరిమానా మాత్రమే కాకుండా, ప్రజా సేవలో భాగస్వామ్యం ద్వారా బాధ్యతను గుర్తు చేసే ప్రత్యేక శిక్ష విధించబడింది.

# పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, సోలార్ ప్లాంట్ పనులను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. కన్నాల, నాగారం, గుంజపడుగు గ్రామాల్లో పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, సోలార్ ప్లాంట్ పనులను పరిశీలించారు. కన్నాల పాఠశాలలో ప్రహరి గోడ, గేట్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నాగారం సబ్‌సెంటర్ నిర్మాణం నెలలోగా పూర్తి చేయాలని, గుంజపడుగు జడ్పీహెచ్ఎస్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పీహెచ్‌సి భవనం మార్చి నాటికి హ్యాండ్ ఓవర్ చేయాలని, సోలార్ ప్లాంట్ ఫిబ్రవరి చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలన్నారు. సోలార్ ప్రాజెక్టులు రాష్ట్రంలో సహకార రంగంలో మొదటిసారిగా పెద్దపల్లిలో చేపడుతున్నందున ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నామని, అధికారులు సంకల్ప సిద్ధితో కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బిట్టుపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసి రోడ్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో డీసీఓ శ్రీమాల, రెడ్కో జిల్లా మేనేజర్ దురిశెట్టి మనోహర్, కేడీసీసీ బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు, ఎంపిడిఓ శ్రీజ, తహశీల్దార్ అరీఫోద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు సరైన విధానం కాదు

-గ్రామపంచాయితీలో సర్పంచ్,ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో తీర్మానం.



**దేవరకొండ జనవరి 22.(నీలగిరి ఎక్స్ ప్రెస్).** నల్లగొండ జిల్లా డిండి మండలం గోనబోయినపల్లి గ్రామంలో సర్పంచ్ వర్కాల బాల నారాయణ, ఉపసర్పంచ్ బద్దెల బాలలింగయ్య , గ్రామ పంచాయతీ 10మందివార్డుసభ్యులు,ఒక కో ఆప్షన్ సభ్యుడు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ మహాత్మాగాంధీ పేరుతో నడుస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తుంగలో తొక్కుతూ కోట్లాదిమంది గ్రామీణ పేదల కడుపు కొట్టాలని చూస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని మహాత్మ గాంధీ పేరును తొలగించడం సరైన విధానం కాదని తీర్మానించడమైనది. రాష్ట్రాల మీద 40 శాతం భారం మోపడం సరైన విధానం కాదు. కేంద్ర ప్రభుత్వము ప్రజలకు అన్యాయం చేసే దిశగా వాళ్ళ నిర్ణయాలు ఉన్నాయని వారు అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వర్కాల బాలనారాయణ,ఉప సర్పంచ్ బద్దెల బాల లింగయ్య, వార్డు సభ్యులు, వరికుప్పల వసంత, అంబటి మోహన్, ఎలిజాలరామాంజనేయులు, బద్దెల బాలమ్మ, మద్దెల దామోదర్, వరికుప్పల జ్యోతి, తెలకపల్లి లలిత, శిగకుమార్, పాలే రాజు, కో ఆప్షన్ సభ్యుడు నడింపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ



**అమ్రాబాద్ ,జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** అచ్చంపేట పట్టణంలో సీఎం కప్ 2025 రెండో విడత క్రీడాజ్యోతి ర్యాలీ ఘనంగా జరిగింది. స్థానిక బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సీఎం కప్‌ను నిర్వహిస్తోందని, ఈ టార్చ్ ర్యాలీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా క్రీడలపై అవగాహన పెంచి అన్ని గేమ్స్ పట్ల ఆదరణ పెంపొందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఐక్యతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్డీవో, ఎంపీడీవోలు, తాసిల్దార్, ఎంఈఓ, ఫిజికల్ డైరెక్టర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట ,జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణం కొత్త బస్టాండు ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే వంశీకృష్ణ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, మున్సిపల్ అధికారులను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, బాలరాజ్, గోపాల్ రెడ్డి, మల్లేష్, మహబూబ్ అలీ, మాజీ ఎంపీపీ రామనాథం, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# గెలుపు గుర్రాలకే టిఆర్‌పి టికెట్లు

**- గుండవేణ స్వామి**




**పెద్దపల్లి ,జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మున్సిపల్ ఎన్నికల వాతావరణంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపుతున్నట్లు పార్టీ సీనియర్ నాయకుడు గుండవేణ స్వామి ప్రకటించారు. రామగుండం కార్పొరేషన్‌తో పాటు మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీలలోని అన్ని స్థానాలకు గెలుపు గుర్రాలకే బి-ఫారాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పెద్దపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యావంతులు, ఉద్యమకారులు, యువత, మేధావులు ఎన్నికల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను, ముఖ్యంగా బీసీలను మోసం చేశాయని విమర్శించారు. కత్తెర గుర్తుపై పోటీ చేసే టిఆర్‌పి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారానే బీసీ, ఎస్సీ, ఎస్టీ, పేద వర్గాలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని స్వామి అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్‌పి అధికారంలోకి రావడంలో జిల్లా ప్రజలు కీలక పాత్ర పోషించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**కరీంనగర్ ,జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కరీంనగర్ 42వ డివిజన్‌కు చెందిన పశుసంవర్ధక శాఖ రిటైర్డ్ జిల్లా అధికారి డాక్టర్ పంజాల రాజన్న గౌడ్ గురువారం వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు కలిపి 150 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ, రాజన్న గౌడ్ నీతి, నిజాయితీకి మారుపేరని, విద్యార్థి నాయకుడిగా ప్రజా పోరాటం చేసి మంచి పేరు సంపాదించారని, అధికారిగా నాలుగు దశాబ్దాల పాటు ప్రజలకు సేవలందించారని గుర్తుచేశారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని, పార్టీ తరఫున సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాజన్న గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీ విలువలు తనకు దగ్గరగా ఉన్నాయని తెలిపారు. డివిజన్ ప్రజల ఆశీర్వాదంతో కార్పొరేటర్‌గా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆకుల నరసన్న, ఆర్ష మల్లేశం, మల్లికార్జున, రాజేందర్, గుడూరి మురళి, కోటగిరి భూమా గౌడ్, వేల్పుల వెంకటేష్, పడాల అజయ్ గౌడ్, కొత్తూరు జగన్ గౌడ్, నేరేళ్ల నాగన్న గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**- బండారి శేఖర్**



**కరీంనగర్ ,జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనవరి 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ 130వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంచిర్యాల చౌరస్తా నుండి నేతాజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరయోధుడని, ఆయనే సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టిన మహోన్నత వ్యక్తి అని శేఖర్ పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పార్టీ తరఫున పోటీ చేస్తామని తెలిపారు. కరీంనగర్, రామగుండం నగరపాలక సంస్థలు, 10 మున్సిపాలిటీలలో పోటీకి సింహం గుర్తు ఆశావహులు ఇప్పటికే 86 మంది దరఖాస్తులు చేసుకున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి జిదేవరాజన్ ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. జిల్లాలో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ సత్తా చాటుతుందని, పోటీ చేయదలచిన వారు పార్టీ సభ్యత్వం తీసుకుని జిల్లా కమిటీకి దరఖాస్తు చేయాలని శేఖర్ సూచించారు. పార్టీ బి-ఫారాలు జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ ఆమోదంతో ఆశావహులకు అందజేస్తామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

**- కలెక్టర్ పమేల సత్పతి**




**కరీంనగర్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ల వద్ద నివారణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి సూచించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రమాద ప్రదేశాల్లో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవాలని, తరచుగా ప్రమాదాలు జరిగే చోట్ల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని, ట్రాఫిక్ రూల్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ కరీంనగర్-జగిత్యాల రోడ్డుకు ఇరువైపులా చదును చేయాలని, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, లైటింగ్ ఏర్పాటు అవసరమని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలో స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, సోలార్ లింకింగ్ సిస్టం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కీర్తి భరద్వాజ్ జాతీయ రహదారి 563లో తీసుకున్న భద్రతా చర్యలను వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ పురుషోత్తం, ఆర్టీసీ డిఎం సునంద, ఏసీపీ వెంకటస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన సదస్సు




**కరీంనగర్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మానేరు రివర్ ఫ్రంట్‌లో లేక్ పోలీస్ అవుట్‌పోస్ట్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే అరైవ్ అలైవ్ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టౌన్ ఏసీపీ వెంకటస్వామి, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావు హాజరయ్యారు. డ్యామ్ పరిసర ప్రాంతాల్లో వాకర్స్, విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటస్వామి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వేసుకోవాలని చెప్పారు. బైక్‌పై ముగ్గురు ప్రయాణించడం చట్టవిరుద్ధమని, మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాలకు ముప్పు అని హెచ్చరించారు. వయసు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, మితిమీరిన వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని గుర్తు చేశారు. తరువాత విద్యార్థులు, వాకర్స్‌తో కలిసి అధికారులు రోడ్డు నిబంధనలు పాటిస్తామని, ప్రమాదాల రహిత సమాజం కోసం కృషి చేస్తామని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావు, లేక్ పోలీస్ అవుట్‌పోస్ట్ ఆర్ఎస్ఐ రమేష్, ఇతర పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విబిజిరాంజి చట్టంపై మండల కార్యశాల



**కరీంనగర్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మానకొండూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కంది రాజీరెడ్డి ఆధ్వర్యంలో విబిజిరాంజి చట్టం 2025 మండల కార్యశాల నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విబిజిరాంజి చట్టం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గతంలో 100 రోజుల పనిని ఇప్పుడు 125 రోజులకు పెంచడం ద్వారా పేదలను ఆదుకునే విధంగా చట్టం రూపొందించారని చెప్పారు. గతంలో 15 రోజులు దాటినా పనికి డబ్బులు అందక ప్రజలు ఇబ్బంది పడేవారని, ఇకపై పని చేసిన వారం రోజుల్లోనే పారితోషికం అందేలా చర్యలు తీసుకున్నారని వివరించారు. ఈ చట్టం ప్రయోజనాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విబిజిరాంజి మండల కన్వీనర్ లక్ష్మీపూర్ ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్, కో-కన్వీనర్ బాషబోయిన ప్రదీప్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పాని తిరుపతి, అంబటి తిరుపతి రాజు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణ చారి, ఎస్టి మోర్చా జిల్లా కార్యదర్శి మొగలి శ్రీనివాస్, శంషాబాద్ ఉప సర్పంచ్ డోల్ల సతీష్, వంగల ఆంజనేయులు, సోన్నాకుల శ్రీనివాస్, ఎదలాపురం అశ్విన్ తేజ, మార్కొండ రమేష్ పటేల్, అవుదరి విజయ, నందగిరి బలరాం, రావుల తిరుపతి, గాడిచర్ల భూమయ్య, తాడూరి కిరణ్ రెడ్డి, మాదాసు కుమారస్వామి, దొంగల శ్రీధర్, యాళ్ల రాజగోపాల్ రెడ్డి, మండల రాజిరెడ్డి, కోల శ్రీనివాస్, తంగళ్ళపల్లి సంపత్, మంద శ్రీనివాస్, జంగిలి రాకేష్, వేల్మారెడ్డి రాజేందర్ రెడ్డి, కొండ్రా వరప్రసాద్, కాల్వ సాయికుమార్, రావుల వెంకటరాజం, లక్కర్సు శ్రీనివాస్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి 2026
# జ్ఞానానికి శుభారంభం



మాఘ శుక్ల పక్షం పంచమి తిథి సందర్భంగా దేశవ్యాప్తంగా వసంత పంచమి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. విద్య, జ్ఞానం, కళల అధిష్ఠాత్రి అయిన శ్రీ సరస్వతి దేవి అవతరించిన రోజు కావడంతో ఈ పర్వదినానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. పురాణాల ప్రకారం బ్రహ్మదేవుడు కమండలం నుంచి నీటిని చల్లగా, ఆ నీటినుంచి వీణధారిణి సరస్వతి దేవి ఆవిర్భవించిందని విశ్వాసం. ఆమె వీణ నాదం వల్ల ప్రపంచానికి శబ్దం, జ్ఞానం, చైతన్యం లభించిందని చెబుతారు. అప్పటి నుంచే ఈ రోజున సరస్వతి పూజ ఆచారం ప్రారంభమైంది. శుభ ముహూర్తం ,ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:33 గంటల వరకు సరస్వతి పూజ, అక్షరాభ్యాసం, విద్యారంభం, గృహప్రవేశం, వ్యాపార ప్రారంభం, అన్నప్రాసనం వంటి శుభకార్యాలు చేయడం అత్యంత శుభప్రదమని పండితులు సూచిస్తున్నారు. అక్షరాభ్యాసానికి ప్రాధాన్యం ఈ రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం అత్యంత శుభప్రదం. తెలంగాణలోని బాసర క్షేత్రానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి చిన్నారుల విద్యా ప్రయాణానికి శుభారంభం చేస్తారు. పసుపు రంగు ప్రత్యేకత వసంత పంచమి అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పసుపు రంగు. ఇది ఉల్లాసం, శుభత, జ్ఞానం, సానుకూల శక్తికి ప్రతీక. ఈ రోజున పసుపు దుస్తులు ధరించడం, పసుపు పుష్పాలతో పూజలు చేయడం ఆనవాయితీ. చక్కెర పొంగలి, పులిహోర, పసుపు రంగు తీపి వంటకాలను సమర్పిస్తారు. పూజ విధానం ఇంట్లో సరస్వతి దేవి విగ్రహం లేదా చిత్రాన్ని ప్రతిష్ఠించి, యా కుందేందుతుషారధవలా వందనం పఠించి, ఓం ఐం సరస్వత్యై నమః మంత్రాన్ని జపిస్తారు. ఇది విద్య, బుద్ధి, ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుందని విశ్వాసం.

ముగింపు : వసంత పంచమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, జ్ఞానానికి పునాది, సృజనకు ప్రేరణ, శుభారంభాలకు దారి చూపే పవిత్ర దినం. ఈ వసంత పంచమి 2026 అందరి జీవితాల్లో విజ్ఞానం, విజయం, శాంతి, ఆనందం నింపాలని ఆకాంక్షిద్దాం.

**శుభ వసంత పంచమి శుభాకాంక్షలు**




## జర్నలిస్టుల సంక్షేమం కోసం డబ్ల్యుజేఐ పోరాటం



**పెద్దపల్లి ,జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్రంలోని గ్రామీణ జర్నలిస్టుల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుజేఐ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం, రామగుండం మండలాల ప్రెస్ క్లబ్ సభ్యులు కరీంనగర్‌లో డబ్ల్యుజేఐ నేతలను కలసి, తమ ప్రెస్ క్లబ్‌లను డబ్ల్యుజేఐ అనుబంధంగా కొనసాగించేందుకు అనుమతి ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. దీనికి డబ్ల్యుజేఐ నాయకులు అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ, సమాజాన్ని చైతన్యపరచడంలో జర్నలిస్టులు, విద్యావేత్తల పాత్ర కీలకమని అన్నారు. డబ్ల్యుజేఐ దీర్ఘకాలిక పోరాటం ఫలితంగా ప్రింట్ మీడియాతో పాటు టెలివిజన్, రేడియో, డిజిటల్ మీడియా జర్నలిస్టులు కూడా వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, కార్మిక భద్రతా పరిధిలోకి వచ్చారని తెలిపారు. జర్నలిస్టుల్లో ఐక్యత లోపించడం వల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. డబ్ల్యుజేఐ నాయకులను కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పంజాల రాధాస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి సందూరి చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి కాంపెల్లి మల్లిఖార్జున స్వామి, కోశాధికారి నగునూరి రాజయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**కడ్తాల్, జనవరి 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఆలయ ధర్మకర్త వింజమూరి రామానుజచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు అర్చనలు, అభిషేకలు, పూజలు, 24న గరుడసేవ, ఎదురుకోళ్లు, 25న స్వామివారి కళ్యాణం రాత్రికి రథోత్సవం, 26న అశ్వవాహన సేవ, ప్రత్యేక పూజలు, 27న చక్రతీర్థం కార్యక్రమాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## మైనంపల్లి లోగ్రామ సభ



**దేవరకొండ జనవరి 22.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ నాయక్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు .ఈ గ్రామ సభకు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొని పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని అన్నారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో పరిష్కరిస్తానని తెలిపారు. ఈసమావేశంలో ఉప సర్పంచ్ లాలు,వార్డు సభ్యులు సంతోష వెంకట్ లక్ష్మీ ప్రశాంత్, సునీత బద్దు, కిషన్,స్నేహ వినోద్, నాగరాజు,దాసు, పంచాయతీ కార్యదర్శి అంబెడ్కర్,జిపివో శంకర్, ఆర్డబ్ల్యూఎస్ఏ ఈ హుసేన్ నాయక్,వ్యవసాయ సహాయ అధికారి అభిలాష్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి,విబికే సేవ్య, అంగన్వాడీ టీచర్లు, కమలమ్మ, దేవి,బుజ్జి, ఏఎన్ఎం విజయ, విద్యావతి, ఆశా కార్యకర్తలు అలివేలు,ధనమ్మ, ఝాన్సీ, విద్యుత్ లైన్ మెన్ శివ గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జరిగిన ప్రమాదంపై ఆరా తీసిన సర్పంచ్



**దేవరకొండ జనవరి 22.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు విహారయాత్రకు వెళ్లడంతో రెండు రోజుల క్రితం రాజమండ్రి సమీపంలో దీవాన్ చెరువు దగ్గర యాక్సిడెంట్ అయిన విషయం తెలుసుకొని గురువారం విహారయాత్ర నుండి వచ్చిన విద్యార్థులను ,ఉపాధ్యాయుల బృందాన్ని నల్గొండ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, డిండి సర్పంచ్ నల్లగంతుల రవి ఆరా తీయడం జరిగింది. అనంతరం విద్యార్థులకు చికిత్స నిమిత్తం డాక్టర్లను పిలిపించి అత్యవసర చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ రాజు,మహేష్, అంజి, ఆంజనేయులు, చింటూ, రాంబాబు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా నీలగిరి ఎక్స్‌ప్రెస్ దినపత్రిక వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ



**కరీంనగర్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా నీలగిరి ఎక్స్‌ప్రెస్ మరియు స్టేట్ జర్నలిస్టుల అసోసియేషన్ క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజా సమస్యలను నిష్పాక్షికంగా ప్రజల ముందుకు తీసుకువస్తున్న నీలగిరి ఎక్స్‌ప్రెస్ దినపత్రిక సామాజిక బాధ్యతతో జర్నలిజం నిర్వహిస్తోందని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు జర్నలిస్టుల వృత్తిని మరింత బలోపేతం చేస్తాయని అభినందించారు. కార్యక్రమంలో నీలగిరి ఎక్స్‌ప్రెస్ జిల్లా ఇన్‌చార్జి దేవి శెట్టి నవీన్, టౌన్ రిపోర్టర్ నిలిగొండ సురేష్, అక్కెనపల్లి నాగరాజు, పాత్రికేయ బృందం పాల్గొన్నారు.

## పాలిసేట్ టాలెంట్ టెస్ట్ 2026లో ప్రతిభ చాటిన విద్యార్థులు



**హుస్నాబాద్, జనవరి 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలిసేట్ టాలెంట్ టెస్ట్ 2026లో జిల్లా వ్యాప్తంగా 35 పాఠశాలల నుండి 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ, పాలిసేట్ ఎంట్రెన్స్ పరీక్ష తరహాలో నిర్వహించిన ఈ టెస్ట్?లో విజేతలకు హుస్నాబాద్ ఆర్డిఓ వి. రామ్మూర్తి చేతుల మీదుగా బహుమతులు అందజేయబడినట్లు తెలిపారు. మాంటిస్సోరి పాఠశాల విద్యార్థి జి. రామన్ మొదటి స్థానం, సిద్ధార్థ పాఠశాల విద్యార్థి రెండవ స్థానం, జెడ్పిహెచ?స్ బాలుర పాఠశాల విద్యార్థి నాగచైతన్య మూడవ స్థానం సాధించారు. విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు ప్రభుత్వ పాలిటెక్నిక్ హుస్నాబాద్ తరఫున అందజేయబడ్డాయి. పరీక్షలో పాల్గొన్న అన్ని విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, పాఠశాల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరీక్షకు కన్వీనర్?గా కళాశాల ప్రిన్సిపాల్ పంచదార శ్రీదేవి, కోఆర్డినేటర్?గా మహమ్మద్ వహీద్ వ్యవహరించారు.

## శాతవాహనలో విశ్వవిద్యాలయంలో మెగా ఉద్యోగ మేళా

**కరీంనగర్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**




శాతవాహన విశ్వవిద్యాలయంలో జనవరి 24న మెగా ఉద్యోగ మేళా జరగనుంది. ఉపకులపతి ఆచార్య యు. ఉమేశ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ తెలిపారు. విశ్వవిద్యాలయంనిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ మేళాకు తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి, రిటైర్డ్ ఐఏఎస్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈ ఉద్యోగ మేళాలో 60కిపైగా కార్పొరేట్ కంపెనీలు పాల్గొని, ఐటీ, ఫార్మసీ, నర్సింగ్, హాస్పిటాలిటీ, బ్యాంకింగ్, రిటైల్, ఎఫ్ఎంసీజీ, మేనేజ్మెంట్ రంగాల్లో 5000కిపైగా ఉద్యోగాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. వార్షిక వేతనం కనీసం రూ.1,20,000 నుండి గరిష్టంగా రూ.4,50,000 వరకు లభించనుంది. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, ఐటీఐ, బీఈ/బీటెక్, ఎంఈ/ఎం.టెక్, బీఎస్సీ, బీ.కామ్, బీబీఏ, ఎంఎస్సీ, ఎం.కామ్, ఎంబీఏ, ఎంసీఏ, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ మేళాలో పాల్గొనవచ్చు. పాల్గొన్న వారిలో కనీసం 25%30% మందికి ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఈ. మనోహర్, ఓఎస్డీ టూ వీసీ డాక్టర్ డి. హరికాంత్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాకాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. పద్మావతి, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి

-రాజ్య సభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్



**ఆమనగల్లు, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రాష్ట్రం సర్వతో ముఖా భివృద్ధి చెందుతుందని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.గురువారం అచ్చంపేటకు వెళ్తున్న క్రమంలో ఆమనగల్లులో కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఎంపీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం యువతకు అధిక ప్రాధాన్యత నిస్తుందని , సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెన్నారెడ్డి, గుర్రం కేశవులు, మానయ్య,జగన్, శ్రీనివాస్ రెడ్డి ఖాదర్ ఖాద్రి,ఖాదర్,రహీం, కరీం, శ్రీరాములు కాలే మల్లయ్య, ఎంగలి ప్రసాద్,నాసర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

**ఆమనగల్లు, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు మండల పరిధిలోని విటాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచి పర్వతాలు కు చెందిన గడ్డివాము గురువారం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని పూర్తిగా దగ్ధమైంది. దగ్ధమైన గడ్డివాము విలువ రూ.30 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. పశువుల మేత కోసం తన వ్యవసాయ పొలంలో గడ్డిని భద్రపరచుకున్నట్లు పర్వతాలు తెలిపాడు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని ఆయనస్పందించి కోరారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం

– ఆమనగల్లు సివిల్ జడ్జి కాటం స్వరూప



**ఆమనగల్లు, జనవరి 22(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం సాధ్యమని ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప చెప్పారు. రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని ఆమనగల్లులోని న్యాయవాదులకు ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. క్రీడలలో గెలుపోటములు సహజమని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదిలాల్, ఆంజనేయులు, లక్ష్మణ శర్మ, శిరీష్,శేఖర్ గౌడ్, మధు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసిన నల్గొండ కమిషనర్ బి శరత్ చంద్ర

**నల్లగొండ ,జనవరి 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ కార్పొరేషన్ నూతన కమిషనర్ నియమితులైన శరత్ చంద్ర గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నల్గొండను 'సూపర్ స్మార్ట్ సిటీ'గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. హైదరాబాద్ తరహా లో మౌలిక వసతులు కల్పించి, అభివృద్ధి పనులను పరుగులు పెట్టించాలని ఆదేశించారు. కార్పొరేషన్ ను ఆదర్శంగా నిలిపేలా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కమిషనర్ కు మంత్రి దిశానిర్దేశం చేశారు.



# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కడ్తాల్, జనవరి 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఇప్పల్ల అంజయ్యకి హాస్పిటల్ చికిత్స కోసం రూ.2లక్షల ఎల్వోసి, గిన్నె ప్రభుసేనకి రూ.40వేల చెక్కు మంజూరైన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మరియు స్థానిక నాయకులు సహకారం ద్వారా మంజూరైన ఎల్వోసి మరియు చెక్కును లబ్ధిదారులకు అందచేయడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇటీవల దురదృష్టావశు ఏదో రకంగా అనారోగ్యం పాలైన పేదలకు సిఎంఆర్ఎఫ్ డబ్బులు చేయుతనిస్తుందని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మందికి ఆర్థికంగా చేదోడుగా నిలిచిందని అన్నారు. అర్హులైన వారందరికీ సిఎంఆర్ఎఫ్ సంక్షేమ పథకాలతో పాటు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ మరియు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూన్నామన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ పథకాలను రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక తెలంగాణ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పట్టణ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, ఉప సర్పంచ్ ఈరెడ్డి యాదగిరి రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మా నాయక్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీశైలం, వార్డు సభ్యులు జాంగిర్ బాబా, కర్రోళ్ల రమేష్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, మండల అధ్యక్షులు శ్రీకాంత్, రవి నాయకులు చందోజి, మన్నెం రెడ్డి, శ్రీకాంత్, లక్ష్మణ్, మల్లేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కరికుల నిర్మాణం శాస్త్రసాంకేతిక రంగాల అభివృద్ధి పథంలో జరగాలి

**హైదరాబాద్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇస్లామియా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా శాఖ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు పి. వెంకటేశ్వర ప్రసాద్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముత్యాల రవీందర్ మాట్లాడుతూ, "ప్రస్తుతం ఉపాధ్యాయులు అనేక మానసిక ఒత్తిడిలో ఉన్నారు. విద్యా రంగంలోని సమస్యలు కొత్తగా ఉపాధ్యాయ వృత్తిలోకి రావాలనుకునే యువతను నిరుత్సాహపరుస్తున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలు చేపడుతున్నప్పటికీ, ముందుగా ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో పనిచేసే పరిస్థితులు కల్పించాలని ఆయన సూచించారు. అధికారులు మారినప్పుడల్లా విద్యాశాఖ చేసే అనవసర ప్రయోగాలు బోధనభ్యాసన ప్రక్రియలకు అంతరాయం కలిగిస్తున్నాయని విమర్శించారు.దాదాపు దశాబ్దం తర్వాత మారబోతున్న కరికులంలో వైద్య, విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలు, రాజ్యాంగ పరిధిలోని అంశాలకు ప్రాధాన్యతనిస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల ఆర్థిక బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, నాలుగు డీ.ఏ.లను చెల్లించాలని, మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ నివేదికను అమలు చేయాలని కోరారు. అద్దె భవనాల్లో నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్, గుమాస్తా పోస్టులను నింపి కార్యాలయ పనిఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు.సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, జాతీయ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.పాఠశాలల విలీనం, మూసివేతలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 9న ఢిల్లీలో జరగనున్న మార్చ్ టు పార్లమెంట్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు తరలి రావాలని ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు.జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రాంబాబు మాట్లాడుతూ, "టీఈటీ రద్దు, సీపీఎస్ రద్దు ఉద్యమంలో అందరూ చురుకుగా పాల్గొనాలి" అని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్. రామానందయ్య, ఏ. రమణారావు, ఉపాధ్యక్షులు డా. ఎం. సురేందర్, ఎం. వెంకటేశ్వర రెడ్డి, సీతారామ శాస్త్రి, కార్యదర్శులు అందేకర్ రవి, శ్రీమతి వెంకటరమణ, శ్రీమతి అన్నపూర్ణ దేవి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




# మిర్యాలగూడలో జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవం సందడి




**మిర్యాలగూడ, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్‌గ్రౌండ్‌లో మిర్యాలగూడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలు ఘనంగా జరిగాయి. రోడ్డు భద్రతా మాసోత్సవల్లో భాగంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి , సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, డీఎస్పీ రాజశేఖర్ రాజు పాల్గొన్నారు.మిర్యాలగూడ ఆటో యూనియన్, లారీ అసోసియేషన్, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "మిర్యాలగూడ పట్టణంలో ఒకే ప్రధాన రహదారి ఉండటంతో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. ప్రమాదాలను అరికట్టేందుకు త్వరలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయనున్నాం" అని తెలిపారు.అలాగే యువతకు పిలుపునిస్తూ, "హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు. ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలను భద్రంగా ఉంచుకోవాలి" అని సూచించారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో అధిక స్థానాలు గెలవాలని సిపిఐ పిలుపు



**నాగర్‌కర్నూలు, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో అధిక స్థానాలకు సిపిఐ పోటీ చేస్తుందని జిల్లా కార్యదర్శి ఎస్. ఎండి. ఫయాజ్ తెలిపారు.సిపిఐ జిల్లా సమితి సభ్యులు బండి లక్ష్మీపతి, తుమ్మల శివుడు, మర్యాద వెంకటయ్య, పి. పరశురాం తదితరులతో సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, "ఈ ఎన్నికల్లో ప్రజలు అభ్యర్థుల చరిత్రను పరిశీలించి ఓటు వేయాలి. నిత్యం ప్రజల కోసం పనిచేసే వ్యక్తులను ఎన్నుకోవడం ద్వారా పట్టణ ప్రాంతాలన్నీ అభివృద్ధి వైపు నడుస్తాయి" అని అన్నారు.గడచిన వంద సంవత్సరాలుగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, "ఈ ఎన్నికల్లో డబ్బు, మద్యం, మతం, కులం వంటి మహమ్మారులను పారదోలాలి. ఎన్నికలు స్వేచ్ఛగా జరిగేలా ఎన్నికల కమిషన్, అధికార యంత్రాంగం కృషి చేయాలి. ప్రజలు కూడా సహకరించాలి" అని ఫయాజ్ పిలుపునిచ్చారు.జిల్లాలో అత్యధిక శాతం ఉన్న యువతీయువకులు ఈ డబ్బు, కులం, మతం వంటి ప్రభావాలను పక్కన పెట్టి, రాజకీయాలు చేసే వారికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. సిపిఐ జిల్లా సమితి త్వరలో సమావేశం నిర్వహించి మరిన్ని వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

# మహబూబాబాద్‌లో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం



**మహబూబాబాద్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవడం, ప్రమాదాల నివారణకు సీట్‌బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, దీర్ఘదూర ప్రయాణాల్లో విశ్రాంతి తీసుకోవాలని, శీతాకాలంవర్షాకాలంలో రోడ్డు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలతో నిర్వహించబడుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎం. సాయి చరణ్, వెంకట్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రమోద్ రెడ్డి, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వెలిచాల రాజేందర్ వాక్యాలపై మాజీ మేయర్ సునీల్ రావు విమర్శలు



**కరీంనగర్ ,జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ భగత్‌నగర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మేయర్, బీజేపీ నాయకుడు యాదగిరి సునీల్ రావు, కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. సునీల్ రావు మాట్లాడుతూ, రాజేందర్ ప్రజలను మభ్యపెడుతూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను అవమానించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గత 35 సంవత్సరాలుగా ప్రజా క్షేత్రంలో పనిచేస్తూ ప్రజల మద్దతుతో రాజకీయ జీవితం నిర్మించుకున్నామని, ఐదు సార్లు ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులమని తెలిపారు. కరీంనగర్ నగర అభివృద్ధి వెనుక తమ పాత్ర స్పష్టంగా కనిపిస్తుందని, గత ఐదు సంవత్సరాల్లో నగరం ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. రాజేందర్ పద్ధతి మారకపోవడం వల్లే ప్రజలు తిరస్కరిస్తున్నారని, ఇప్పటికైనా ఆయన తన విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. సునీల్ రావు మాట్లాడుతూ, ప్రజల సమస్యలు తెలిసిన నాయకులం మేమని, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్నారు. రాజేందర్ ఆరోపణలు నిరాధారమని, ప్రజల మద్దతుతోనే తాము రాజకీయాల్లో కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో 42వ డివిజన్ బీజేపీ నాయకులు ఉపేందర్, కన్నం శ్రీనివాస్, వెంకట్ రావు, పండుగ నాగరాజు, ప్రభాకర్, ఉయ్యాల శ్రీనివాసతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో భారీ చేరికలు



**కరీంనగర్ జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుజురాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులు, అంబేద్కర్ సంఘ యువజన నాయకులు, మహిళా సంఘాల నాయకులు బీజేపీలో చేరారు. ఎర్ర శ్రీధర్, ఎర్ర వసంతమ్మ, పంజాల రాధాస్వామి, ఇల్లందుల ప్రణీత్‌తో పాటు పలువురు నాయకులు బీజేపీలో చేరగా, వారిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, మోడీ పాలనకు ఆకర్షితులై నాయకులు బీజేపీలో చేరారని, వారి చేరికతో పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మాజీ పట్టణ అధ్యక్షులు గంశెట్టి రాజు, నాయకులు నల్ల సుమన్, యాల సంజీవరెడ్డి, తిప్పబత్తిని రాజు, నాంపల్లి సుమన్, బోరగాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోంది





**సిద్దిపేట, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి, మహాత్మాగాంధీ పేరును తొలగించడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మార్కుక్ మండలం దామరకుంట గ్రామం, గజ్వేల్ మండలం దాచారం గ్రామాలలో విధానసభ స్థాయి సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలకు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ, "కేంద్రంలో పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోంది. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి 'వి.బి.జి. రాంజీ' పేరుతో అమలు చేయాలని ప్రయత్నించడం, అలాగే కేంద్రం అందించే నిధులను తగ్గించి 60 శాతం రాష్ట్రాలు, 40 శాతం కేంద్రం భారం మోయాలని నిర్ణయించడం కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుంది" అని విమర్శించారు. అలాగే లేబర్ కోడ్లను రద్దు చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీల హక్కులను హరించడం, వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పనులను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో అనేక మంది కార్మికులు, గిరిజనులు వలస వెళ్లే పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. యూపీఏ ప్రభుత్వం కాలంలో కామన్ మినిమం ప్రోగ్రామ్‌లో భాగంగా పేదలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతోనే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. ఈ పథకాన్ని రద్దు చేయాలనే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఉపాధి కార్మికులు, రైతులతో సమావేశం నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ విధానాలపై వారికి అవగాహన కల్పించారు.

# కాంగ్రెస్ పాలన మెదక్‌ను అధ్వాన్నంగా మార్చింది

**- మాజీ మంత్రి హరీష్ రావు**



**మెదక్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇందిరా గాంధీ హయాం నుంచి 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లాను ఊరించింది తప్ప జిల్లాగా చేయలేదు. కానీ కేసీఆర్ మాట ఇచ్చి, మెదక్‌ను జిల్లాగా చేసి చూపించారు. ఒకప్పుడు వారానికి ఒకసారి మంచినీళ్లు వచ్చే మెదక్‌లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన మంజీరా జలాలు అందించాం. కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, 100 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, మైనార్టీ స్కూల్స్, రైతు బజార్, గ్రంథాలయం, షాదీఖానాఇవన్నీ బీఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి" అని తెలిపారు. "మెదక్‌కు రైలు తెచ్చింది, పట్టణంలో నాలుగు లైన్ల రోడ్లు వేసింది, ఘనపురం కాలువలను ఆధునీకరించింది, హల్దీ వాగుపై చెక్‌డ్యాములు కట్టింది కేసీఆర్ ప్రభుత్వమే. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతోంది. మెదక్ అభివృద్ధి కోసం చేసిన ఒక్క పనిని చూపించగలరా? కాంగ్రెస్ పాలన మెదక్‌ను అధ్వాన్నంగా మార్చింది" అని విమర్శించారు. "మైనార్టీలకు 4000 కోట్లు బడ్జెట్ పెడతామని మోసం చేశారు. ఇమామ్, మౌజంలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఘనపురం ప్రాజెక్టు కింద క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి తీసుకొచ్చారు. కేసీఆర్ రైతుబంధు నిధులు నాట్లకు ఇస్తే, రేవంత్ రెడ్డి కేవలం ఓట్ల కోసమే ఇస్తున్నారు. ట్రాఫిక్ చలాన్ల పేరుతో ప్రజలకు తెలియకుండానే బ్యాంక్ అకౌంట్ల నుండి డబ్బులు కట్ చేస్తామని చెబుతున్నారు. నువ్వు ముఖ్యమంత్రివా లేక సైబర్ నేరగానివా?" అని ప్రశ్నించారు.

"కేసీఆర్ ప్రజల ఖాతాల్లో డబ్బులు వేస్తే, రేవంత్ రెడ్డి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. అవ్వతాతలకు రూ. 50 వేల పెన్షన్ బకాయి, ఆడబిడ్డలకు మహాలక్ష్మి పథకం కింద రూ. 62,500 బాకీ. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చీరలు పంచుతుంటే మహిళలు 'మహాలక్ష్మి పైసలు ఎప్పుడు ఇస్తావ్' అని నిలదీశారు. చెన్నూరులో వివేక్ పర్యటిస్తుంటే ప్రజలు 'రోడ్ ఎట్లుంది, వీధి దీపాలు ఇవ్వండి' అని తిరగబడ్డారు. మధిరలో ఉప ముఖ్యమంత్రి భట్టి మీద మహిళలు మహాలక్ష్మి డబ్బులు ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. హైదరాబాదులో పొన్నం ప్రభాకర్‌ను ప్రజలు నిలదీశారు" అని వివరించారు. "ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు నాపై, కేటీఆర్‌పై సిట్ నోటీసులు ఇస్తున్నారు. సమాధానాలు లేక ప్రేమలేఖలాగా సిట్ నోటీసులు పంపిస్తున్నారు. నువ్వు ఎన్ని నోటీసులు ఇచ్చినా, మేము ప్రశ్నిస్తూనే ఉంటాం. మహాలక్ష్మి ఇచ్చేదాకా అడుగుతాం. రైతు రుణమాఫీ అయ్యేదాకా అడుగుతాం. అవ్వతాతలకు 4000 ఇచ్చేదాకా అడుగుతాం. తులం బంగారం ఇచ్చేదాకా అడుగుతాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజు రీఎంబర్స్మెంట్ డబ్బులు ఇచ్చేదాకా వెంటపడుతూనే ఉంటాం. మెదక్‌లో కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే మన జిల్లాను మనమే రద్దు చేసుకోవడం. రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాను రద్దు చేసే కుట్ర చేస్తున్నారు. మెదక్ జిల్లా జిల్లాగానే ఉండాలన్నా, అభివృద్ధి కొనసాగాలన్నా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి. కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించి రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కలిగించాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేకుర్తి సమ్మక్క-సారక్క జాతరకు పటిష్ట బందోబస్తు – సీపీ గౌష్ ఆలం



**కరీంనగర్ రూరల్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జనవరి 28 నుండి 31 వరకు వైభవంగా జరగనున్న రేకుర్తి సమ్మక్క-సారక్క జాతర ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. జాతర ప్రాంగణాన్ని సందర్శించిన సీపీ, బందోబస్తు మ్యాప్‌ను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సీపీ మాట్లాడుతూ, వేలాది మంది భక్తులు జాతరకు తరలివచ్చే సందర్భంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. అమ్మవార్ల గద్దెల వద్ద రద్దీ నియంత్రణ కోసం బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, జాతర ప్రాంగణంలో ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున పార్కింగ్ స్థలాలను కేటాయించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని సూచించారు. భక్తుల దర్శనం సజావుగా సాగేందుకు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో సిబ్బందిని సమన్వయం చేసుకోవాలని అన్నారు. తరువాత ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు సీపీ అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయకుమార్, ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఇతర పోలీస్ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సాహసికుడు నిత్య స్వాప్నికుడు

# నేతాజీ సుభాష్ చంద్రబోస్



నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత దేశ స్వాతంత్ర సమరంలో పాల్గొని బ్రిటిష్ పాలకుల దుర్నీతినిధైర్యంగా ఎదుర్కొని నాటి వలస పాలకులకు సింహస్వప్నంగా మారారు. భారతదేశం విముక్తి కోసం జాతీయ సైన్యం స్థాపించి "జైహింద్ "అనే నినాదంతో స్వాతంత్ర సమరాన్ని ఉధృతస్థాయితో నిర్వహించిన నేతాజీ గొప్ప జాతీయ నాయకులు. స్వతంత్ర సమరయోధులు. స్వాతంత్ర సమర చరిత్రలో నేతాజీ నిర్వహించిన పాత్ర యువతకు స్ఫూర్తిదాయకం సాయుధ పోరాటాన్ని సాధనంగా ఎంచుకున్న గొప్ప దేశభక్తుడు.

**సుభాష్ చంద్రబోస్ -జననం**

1897 సం"లో జనవరి 23వ తేదీన కటక్‌లోజన్మించారు. సుభాష్ చంద్రబోస్ తండ్రి జానకి నాథ్ బోస్ కటక్ మున్సిపాలిటీకి చైర్మన్గా' ప్రభుత్వం న్యాయవాదిగా పని చేసి 1912 సం "లో బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ కు సభ్యులుగా నియమించబడి "రాయ బహదూర్ "బిరుదును పొందారు. బ్రిటిష్ వారి ధమన నీతికి 'దౌర్జన్యాలకు' దోపిడీలకు వ్యతిరేకంగా రాయబహదూర్ త్యజించారు.పదవులకు రాజీనామా చేశారు .మహాత్మా గాంధీ స్వాతంత్ర పోరాటానికి ఆకర్షితుడై దేశవిముక్తిలో కీలకపాత్రను పోషించారు. తండ్రిగారి దేశభక్తి కి నేతాజీ ప్రభావితుడైనాడు.

సంపూర్ణ స్వాతంత్రమే తన ఆరోజు విధానానికి మార్గంగా ఎంచుకొని యువతకు మార్గదర్శిగా నిలిచారు.

**నేతాజీ బహుముఖ ప్రజ్ఞా శాలి**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తించబడ్డారు. చదువులలో అగ్రగణ్యుడిగా అధ్యాపకులు చేత మెప్పు పొందారు.

మెట్రిక్యులేషన్ ' బి'ఏ ఆనర్స్ పరీక్షలో.యూనివర్సిటీ స్థాయిలో రెండవ రాంకు సాధించారు. ఐ' సి' ఎస్ పరీక్షలో ఉత్తమ మార్కులతో పాసైన నలుగురిలో ఒకడిగా నిలిచిన బహుముఖ ప్రజ్ఞావంతుడునేతాజీ.

**నేతాజీ బిమహాత్మా గాంధీ**

నేతాజీ మహాత్మా గాంధీని బొంబాయిలో కలిశాడు. స్వాతంత్రానికి అవసరం వ్యూహాలపై దీర్ఘంగా చర్చించారు.

**విదేశీ వస్తు బహిష్కరణో ద్యమం బినేతాజీ**

కాంగ్రెస్ చేపట్టిన విదేశీ వస్తు బహిష్కరణోద్యమం. బ్రిటిష్ పాలకులను ప్రభావితం చేయలేదు. బ్రిటిష్ ప్రభుత్వం "వేల్స్" రాకుమారన్ని మన దేశ సందర్శనకు పంపింది. రాకుమారుని రాకను నిరసిస్తూ కలకత్తాలో జరిగిన ఉద్యమానికి నేతాజీ నాయకత్వం వహించి విజయవంతం చేశాడు. వేల్స్ రాకుమారుని సందర్శనను భారతజాతి బహిష్కరించాలని నేతాజీ పిలుపునిచ్చారు. రాకుమారుని రాకను నిరసిస్తూఉద్యమాన్నినిర్వహించి సుభాష్ చంద్రబోస్ అరెస్టయ్యాడు.

1941 సం"లో మారువేషంలో సుభా ష్ చంద్రబోస్ ఇంటి నుంచి వెళ్లిపోయాడు . నేతాజీని అనేకమార్లు ప్రభుత్వం జైల్లో నిర్బంధించింది. తన ఉపన్యాసాలతో అగ్ని కణాలు వర్షిస్తూ శుష్క వాగ్దానాలు రిక్తహస్థాలతో స్వాతంత్రం రాదని ఎలుగెత్తి చాటిన ప్రజానేత నేతాజీ.

**రాజకీయాలలో ధ్రువతారబి నేతాజీ**

1922 సంలో సుభాష్ చంద్రబోస్ "బంగ్లార్ కథ" అనే పత్రికకు ఎడిటర్ గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీకి కార్యదర్శిగా గురుతర బాధ్యతలు నిర్వహించారు. 1924లో "స్వరాజ్య పార్టీ" కలకత్తా స్థానిక ఎలక్షన్లో విజయం సాధించింది. తన 27వ'ఏటా మున్సిపల్ కమిషనర్ గా ఎన్నికయ్యారు. కమిషనర్ హోదాలో సుభాష్ చంద్రబోస్ చేపట్టిన సామాజిక కార్యక్రమాలు ప్రభుత్వానికి నచ్చలేదు .ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడనే అభియోగంతో అరెస్టు చేసి బెంగాల్ జైల్లో పెట్టింది. కొంతకాలం తర్వాత "మాండలే జైలు"కు పంపింది. 2సం"రాల పైగా జైలు జీవితాన్ని అనుభవించారు. అదే సమయంలో దేశ బంధు చిత్తరంజన్ దాస్ మరణించాడు. మోతీలాల్ నెహ్రూ విదేశాలకు వెళ్లారు. మహాత్మా గాంధీ రాజకీయ రంగం నుండి విరమించు కున్నారు. స్వాతంత్ర సమరభారం యువ నాయకుల భుజస్కందాలపై పడింది .యువ నాయకులలో నేతాజీ' జవహర్లాల్ నెహ్రూలు ప్రధానమైన వ్యక్తులు.

**స్వరాజ్య పార్టీ ప్రవేశం**

స్వరాజ్య పార్టీ శాసనసభలో ప్రవేశించి ప్రభుత్వాన్ని స్తంభింప చేసింది. ప్రభుత్వం శాసనసవరణ కమిటీని "సైమన్ "అధ్యక్షత ఏర్పాటైన కమిటీలో భారతీయులకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం వలన ప్రజలు సైమన్ కమిషన్ వ్యతిరేకంగా ఉద్యమించారు. బెంగాల్లో సుభాష్ చంద్రబోస్ సారధ్యంలో "సైమన్ కమిషన్" కు వ్యతిరేకంగా నిరసన జరిగింది. ఈ సమయంలో అఖిల బెంగాల్ యువజన సంఘాన్ని పునరుద్ధరించి యువతరం శాసనోల్లంఘనానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు రాజకీయాల్లో పాల్గొనాలని ప్రోత్సహించారు.

**విదేశీ పర్యటన**

1927లో మద్రాసులో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో అఖిలభారత కాంగ్రెస్ కమిటీకి కార్యదర్శిగా ఎన్నికైనారు. జవహర్లాల్ నెహ్రూ' శ్రీనివాస అయ్యంగారితో కలిసి "ఇండియన్ ఇండిపెండెన్స్ లీగను" స్థాపించాడు. 1928బి 1938 సంవత్సరాల మధ్య 10 సం"రాలు విదేశాల్లో పర్యటించి భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ ఆవశ్యకతను విశేషంగా ప్రచారం చేశారు.

**సుభాష్ చంద్రబోస్‌బి కాంగ్రెస్ అధ్యక్ష పదవి**

1938 వ సంవత్సరంలో సుభాష్ చంద్రబోస్ 41వఏట కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైనారు. కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహిస్తూ జవహర్ లాల్ నెహ్రూ అధ్యక్షతన "జాతీయ ప్రణాళిక సంఘం" ఆవిర్భావానికి తోడ్పడినారు. తర్వాత సం"లో జరిగిన ఎన్నికల్లో మహాత్మా గాంధీ అభ్యర్థిగా డాక్టర్ 'పట్టాభి తో పోటీపడి సుభాష్ ఎన్నికల్లో గెలిచాడు. పట్టాభి ఓటమి తన ఓటమి అని మహాత్మా గాంధీ ప్రకటించారు. మహాత్మా గాంధీ అనుచరులతో ఏర్పడిన విభేదాల కారణంగా సుభాష్ చంద్రబోస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు .1939లో కాంగ్రెస్ లోనే "ఫార్వర్డ్ బ్లాక్" అనే సంస్థను ఏర్పాటు చేశారు .రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ వారికి ఫార్వర్డ్ బ్లాక్ సహాయం చేయకూడదని ప్రచారం చేసినందుకు అరెస్ట్ చేసి జైలుకు వెళ్లాడు .జైల్లో ఉన్నప్పుడు నేతాజీ నిరాహార దీక్ష చేస్తానని ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఫలితంగా జైలు నుండి విడుదలయ్యారు. గృహనిర్బంధంలో ఉన్న సుభాష్ చంద్రబోస్ కలకత్తా నుండి పారిపోయాడు.

**ఆజాద్ హిందు ఫౌజ్ స్థాప నేతాజీ**

భారత్ ను బ్రిటిష్ వారి కబంధహస్తాల నుండి విముక్తి కల్పించాలనే ఉద్దేశంతో నేతాజీ జర్మన్ చేరుకున్నారు. హిట్లర్ సాయంతో యూరప్ లో జర్మన్లకు పట్టుబడిన భారతీయ యుద్ధ ఖైదీలతో జర్మనీలో "ఆజాద్ హింద్" సైన్యాన్ని ఏర్పాటు చేశారు. భారతదేశ స్వాతంత్ర పోరాటానికి ప్రపంచ దేశాల మద్దతు పొందిన మహానేత. ప్రపంచ యుద్ధం పసిఫిక్ ప్రాంతానికి వ్యాపించింది. జపాన్ బ్రిటన్ కు వ్యతిరేకంగా యుద్ధంలో పాల్గొన్నది. 1942లో సింగపూర్ జపాన్ వశం అయింది. బ్రిటిష్ వారు తీసుకెళ్లిన భారతీయ సైనికులను ఉద్యోగులను యుద్ధ ఖైదీలను జపాన్ కు అప్పగించారు. వారితోనే "ఇండియన్ నేషనల్ ఆర్మీని" స్థాపించారు .1943 వ సం"లో జపాన్ చేరుకున్న నేతాజీ జపాన్ సహాయం పొందారు. సింగపూర్ భారత స్వేచ్ఛా దళానికి కేంద్రమైంది. అక్కడ నుండే సుభాష్ చంద్రబోస్ లినేతాజీబి చలో ఢిల్లీలి అనే నినాదం ఇచ్చి స్వాతంత్ర ఉద్యమానికి జవసత్వాలు ఇచ్చిన జాతీయ వీరుడు నేతాజీ. 1943 అక్టోబర్లో 21వ తేదీన నేతాజీ నాయకత్వంలో సింగపూర్లో "స్వేచ్ఛా భారత తాత్కాలిక ప్రభుత్వం" ఏర్పాటు అయింది .ఈ ప్రభుత్వాన్ని జపాన్' ఇటలీ జర్మనీ 'బర్మా 'థాయిలాండ్ నేషనల్ చైనా 'ఫిల్ఫిన్స్' మంచూరియా దేశాలు ఆజాద్ హింద్ ఫౌజ్ తాత్కాలిక ప్రభుత్వాన్ని గుర్తించాయి.

1944 ఫిబ్రవరి 4వ తేదీన ఒక చారిత్రాత్మక సంఘటన జరిగింది. అదే రోజు జాతీయ సైన్యం రెండవ స్వాతంత్ర సమరానికి ప్రారంభోత్సవం జరిగింది .మార్చి 18వ తేదీన భారత జాతీయ సైన్యాలు బర్మా సరిహద్దులు దాటి భారత్ విజయం కొరకు మాతృభూమిలో ప్రవేశించాయి. భారత జాతీయ సైన్యపు దళాలు భారత బిబర్మా సరిహద్దు వద్ద "ఇంపాల్ "లోయ ప్రాంతంలో "కోహిమా "ప్రాంతంలో శత్రువులతో హోరాహోరి పోరాడి స్వాతంత్ర సంగ్రామాన్ని నిర్వహించాయి. "ఇంపాల్ "భారత జాతీయ సైన్యం హస్తగతమైంది. బ్రిటిష్ పాలన దెబ్బతింటుందని అనుకున్నారు. భారత జాతీయ సైన్యాన్ని 'ఇంపాల్" కు 3 మైళ్ళ దూరంలో లార్డ్ మౌంట్ బాటెన్ అడ్డుకున్నారు. భారతీయ సైనిక దళాలు ఉపసంహరించబడినాయి. బ్రిటీష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మహావీరుడు. నేతాజీ నేతాజీ బినేతాజీ జైహింద్ అనే నినాదం ద్వారా స్వాతంత్ర సమరాన్ని తీవ్రతరం చేశారు. బ్రిటిష్ వారి గుండెల్లో రైలు పరిగెత్తిన మహావీరుడు నేతాజీ.

**మహిళాభ్యుదయవాది - నేతాజీ నేతాజీ**

ఆజాద్ ఫౌజ్ ను స్థాపించి మొట్టమొదటిసారిగా 1200 మంది స్త్రీలను సైన్యంలో నియమించిన మహిళాభ్యుదయవాది. మహిళా శక్తిని మాతృదేశ విముక్తిలో భాగస్వామ్యం కల్పించిన అభ్యుదయ వాది. ఆదర్శవాది .

**నేతాజీ మరణం**

నేతాజీ .1945 ఆగస్టు 16వ తేదీన జపాన్ సైనిక అధికారి పిలుపుమేరకు తన అనుచరుడైన కర్నల్ హబీబుర్ రహమాన్లు కలిసి బ్యాంకాక్ నుండి బయలుదేరారు. అదే నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతిమయాత్ర. ఆగస్టు 22వ తేదీలో టోక్యో రేడియో నేతాజీ ప్రయాణం చేస్తున్న విమానం "ఫార్మొజాలో" నేల కూ లిందని ప్రకటించింది. నేతాజీ మరణించారని ప్రకటించింది .ఇప్పటికీ నేతాజీ మరణంపై అనేక సందేహాలు ఉన్నాయి.

**వర్థంతులు లేని జాతీయ నాయకులు నేతాజీ**

భారత రాజకీయాలను 25 సంవత్సరాలు ప్రభావితం చేసిన సుభాష్ చంద్రబోస్ కు జయంతిలే తప్ప వర్ధంతులుండవు.

నాకు రక్తం ఇవ్వండి మీకు నేను స్వాతంత్రం సాధిస్తానని నినాదాన్ని ఇచ్చి బ్రిటిష్ వారి గుండెల్లో రైలు పరిగెత్తించిన మహావీరుడు .

**యువతకు నేతాజీ స్ఫూర్తి ధాత- యువతకు నేతాజీ గొప్ప స్ఫూర్తి ధాత.**

భారతీయ యువతకు నేతాజీ జీవిత చరిత్రను బోధించాలి.

పాఠశాల కళాశాల స్థాయిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి.

ప్రభుత్వం నేతాజీ జీవిత చరిత్ర విద్యార్థులకు బోధించే విధంగా విద్యారంగ సంస్కరణ ప్రవేశపెట్టాలి. నేతాజీ ఉపన్యాసాలను వారి జీవితంలోని ముఖ్య సంఘటనలను గ్రంథస్తం చేయాలి. నేతాజీ ఆశయ సాధనకు పని చేయడమే దేశ ప్రజలు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు ఇచ్చే ఘనమైన నివాళి.నేతాజీ భావించినట్లు భారత దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థాయికి చేర్చడం అందరి బాధ్యత .నేతాజీ కలలుగన్న బలమైన భారత నిర్మాణంలో ప్రజలు క్రియాశీలక పాత్ర పోషించి భారత్ సర్వతో ముకాభివృద్ధికి కృషి చేయాలి.

**నేదునూరి కనకయ్య**

రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం
తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక కరీంనగర్
9440245771



# బీజేపీలో చేరిన మాజీ జెడ్పీ చైర్మన్ విజయ గణపతి దంపతులు

**కరీంనగర్ జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కనుమల్ల విజయ గణపతి, ఆయన దంపతులు బీజేపీలో చేరారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. జమ్మికుంటకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కూడా ఈ సందర్భంగా బీజేపీలో చేరారు.బండి సంజయ్ మాట్లాడుతూ, కరీంనగర్ కార్పొరేషన్ సహా తన నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో జరిగిన అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే సాధ్యమైందని తెలిపారు. స్మార్ట్ సిటీ, అమృత్, స్వచ్ఛ భారత్, ఆర్థిక సంఘం నిధులతోనే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో "అభివృద్ధే మా



విధానం, హిందుత్వమే మా నినాదం" అనే ఎజెండాతో ప్రజల్లోకి వెళతామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో మున్సిపాలిటీలకు నిధులు ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల వేళ శంకుస్థాపనలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్‌కు ఓటేయడం వృథా అని, బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుండి మరిన్ని నిధులు, సీఎస్సార్ నిధులు కూడా తీసుకొచ్చి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ డి. శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, జమ్మికుంట నేతలు ఆకుల రాజేందర్, పుప్పాల రఘు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి

## - డీజీపీ సి.వి.ఆనంద్

**కరీంనగర్ ,జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**


37వ జాతీయ రోడ్డు భద్రతా సంవత్సరం2026 దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వి. ఆనంద్ ఆపరేషన్‌రోజ్ రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ను ప్రారంభించారు. స్కూల్ పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టబడింది. అదనంగా 100 ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలను బహుమతులుగా అందజేశారు.సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతను ప్రోత్సహించడంలో తెలంగాణ పోలీసుల చొరవ ప్రశంసనీయం అని,






రాష్ట్రంలో రోడ్డు భద్రతా చర్యలకు పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రాణాంతక ప్రమాదాలను నివారించి, దేశాన్ని ప్రమాద రహిత ప్రాంతంగా మార్చడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఆపరేషన్‌రోజ్ ద్వారా పిల్లలకు రోడ్డు భద్రత, గోల్డెన్ అవర్స్ ప్రాముఖ్యత, అత్యవసర తరలింపు వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో ఘన్శామ్ ఓజా (ఐసో టీమ్ ఇండియా & సేఫర్ ఇండియన్ రోడ్స్), లెంకల మహిపాల్ రెడ్డి (మాజీ సైనికుడు), మహేష్ (యంగ్ ఇండియా మిషన్), శౌర్య తివారీ, లెనకల ధర్మ తేజ రెడ్డి, లెనకల సిరి ప్రియ దర్శని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి మహోత్సవాలకు వైభవంగా ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం



**కరీంనగర్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



కరీంనగర్‌లోని శ్రీ మహాశక్తి దేవాలయం వసంత పంచమి మహోత్సవాల కోసం శోభాయమానంగా అలంకరించబడింది. విద్యారణ్య భారతి స్వామి ఆశీస్సులతో ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపాలు, పూల అలంకరణలతో దేవాలయ ప్రాంగణం ఆకర్షణీయంగా తీర్చిదిద్దబడింది. శుక్రవారం ఉదయం శ్రీ లక్ష్మీ గణపతి, మహాదుర్గ, మహాలక్ష్మి, మహాసరస్వతి అమ్మవార్లకు అభిషేకాలు, అనంతరం మహాసరస్వతి దేవి పూజ, కుంకుమార్చన, విద్యార్థులచే సామూహిక పుస్తక పూజలు జరగనున్నాయి. చిన్నారుల అక్షరాభ్యాసానికి ఈ ఆలయం ప్రత్యేక క్షేత్రంగా నిలిచింది. ప్రతి ఏటా వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు.ఈ వేడుకల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దంపతులు పాల్గొననున్నారు. భక్తులందరూ మహోత్సవ పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు

# వార్తల ప్రచురణలో ప్రజా కలం బేస్

## -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**కోరుట్ల జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ప్రజలకు, ప్రభుత్వానికి, అధికారు లకు దోహదపడే వార్తలను ప్రచు రించడంలో ప్రజా కలం దినపత్రిక అగ్రభాగాన నిలుస్తుందని జగిత్యా ల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అ న్నారు.గురువారం జిల్లా కేంద్రంలో ని ఎస్పీ కార్యాలయంలో ప్రజా క లం దినపత్రిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ అజీమ్ ఆధ్వర్యంలో ప్రజా కలం దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రజా సమస్యలను వెలి కితీస్తూ వాటి పరిష్కారంలో ప్రజా కలం ముందుంటుందని. ప్రజలను చైతన్యవంతులను చేసే విధంగా ప్ర జా కలం విలేకరులు కథనాలు ప్ర చురించాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో ప్రజా కలం గొల్లపల్లి రి పోర్టర్ స్వామి గౌడ్,ఎండపల్లి రిపో ర్టర్ గుండ గంగయ్య, మెట్‌పల్లి రూ రల్ రిపోర్టర్ కుర్ర రాజేందర్, టీ యూడబ్ల్యూజే ఐజేయు. జగిత్యా ల జిల్లా ఈసీ మెంబర్ షేక్ సాజిత్, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా జాయింట్ సెక్రటరీ పింజారి శివ కు మార్, ఈసీ నెంబర్ పొనగాని మ హేందర్ మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరస్వామి బహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు



**కరీంనగర్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కరీంనగర్ మార్కెట్ రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర దేవస్థానంలో జనవరి 23 నుండి 29 వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి బందోబస్తు మ్యాప్‌ను సమీక్షించి, అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూ లైన్ల వద్ద బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, శ్రీవారి కళ్యాణం సమయంలో తోపులాటలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రసాద వితరణ కేంద్రాల్లో క్రమశిక్షణతో కూడిన భద్రత ఉండాలని ఆయన సూచించారు. మార్కెట్ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు ఆదేశించారు.ఆలయ కమిటీ సభ్యులు సీపీకి స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరి స్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, తిరుమల్, ఖరీముల్లాఖాన్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ




**హుస్నాబాద్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ యోగేశ్వర్ సింగ్ జాదవ్ నేతృత్వంలో ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. మల్లె చెట్టు చౌరస్తా నుంచి అక్కన్నపేట చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు హెల్మెట్ ధరించాలి, సీట్‌బెల్ట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనం నడపరాదు, అతివేగం ప్రమాదకరం వంటి సందేశాలతో ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ యోగేశ్వర్ సింగ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ఈ అవగాహనను ప్రజలకు చేరవేయడమే లక్ష్యమని తెలిపారు.కార్యక్రమంలో కానిస్టేబుల్ రవీందర్, హోంగార్డ్ వెంకటేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం జాతరలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**కరీంనగర్, జనవరి 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మేడారం జాతరలో విధులు నిర్వహించే ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని (ఎస్‌డబ్ల్యూఎఫ్‌సీఐటీయూ) నాయకులు రీజినల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. (ఎస్‌డబ్ల్యూఎఫ్) అధ్యక్షుడు జి. రాజేశం మాట్లాడుతూ, జాతరలో పాల్గొనే కార్మికులకు రోజుకు 6 గంటల ఓవర్‌టైమ్ చెల్లించాలని, యాజమాన్యం ముందుగానే ఓ.టీ.పై ప్రకటన చేయాలని కోరారు. కార్మికులకు ఇచ్చే అడ్వాన్స్‌ను 10,000 రూపాయలకు పెంచాలని, కనీస సౌకర్యాలు, భోజన వసతి తప్పనిసరిగా కల్పించాలని సూచించారు.జాతరలో ఎర్నింగ్స్ రాలేదన్న పేరుతో కార్మికుల ఓవర్‌టైమ్ తగ్గించరాదని, 2025 డిసెంబర్ నాటికి డ్రైవర్, కండక్టర్, మెకానిక్ ఖాళీలను రెగ్యులర్ పద్ధతిలో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఇవ్వని యూనిఫామ్, స్టిచ్చింగ్ చార్జీలను చెల్లించాలని, అన్ని డిపోలలో కొత్త డ్యూటీ చార్టులు వేయాలని, విడిభాగాల కొరతను నివారించాలని, అన్ని బస్సులకు ఎయిర్ హారన్‌లు అమర్చాలని కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకుడు జి. రవీందర్, రాష్ట్ర నాయకుడు పుల్లెల మల్లయ్య, రీజినల్ సెక్రటరీ వి. శ్రీనివాస్ పాల్గొన్నారు.



# చిరు మూవీలో కృతిశెట్టి

'వాల్తేరు వీరయ్య' తర్వాత అగ్ర కథానాయకుడు చిరంజీవి, దర్శకుడు బాబీ కలిసి మరో సినిమా చేయబోతున్నారు. . కూతురు సెంటిమెంట్ ప్రధానంగా సాగే కథతో ఈ చిత్రం రూపొందనున్నట్టు సమాచారం. ఇందులో కూతురు పాత్ర కోసం కృతిశెట్టి ఎంపిక దాదాపు ఖరారైనట్టు తెలుస్తోంది. ఈ సినిమాలోనే మలయాళ స్టార్ మమ్ముట్టి కూడా ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. దీనిపై త్వరలోనే ప్రకటన రానుంది.

# గ్లామర్ డోస్ పెంచిన ప్రియా ప్రకాష్ వారియర్..

– ఫ్యాన్స్ కోసం తప్పదు బాస్ అంటున్న ముద్దుగుమ్మ



తొలి సినిమా ఒరు అదార్ లవ్లో కన్నుగీటి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మలయాళ నటి ప్రియా ప్రకాష్ వారియర్, ఆ తర్వాత సినీ అవకాశాల విషయంలో వెనుకబడ్డారు. ప్రారంభంలో టాలీవుడ్, బాలీవుడ్ ల నుండి ఆఫర్లు వచ్చినా, ఆమె నటించిన చెక్, ఇష్క్, బ్రో వంటి తెలుగు చిత్రాలు విజయవంతం కాకపోవడంతో ఇక్కడ అవకాశాలు తగ్గిపోయాయి. స్పెషల్ సాంగ్స్‌లో గ్లామర్ ప్రదర్శించినా పెద్దగా ఉపయోగపడలేదు. తమిళంలో కొని


# సంక్రాంతికి వస్తున్నాం' హిందీ రీమేక్‌లో రాశీఖన్నా

గత ఏడాది తెలుగులో బ్లాక్‌బస్టర్‌గా నిలిచి హయ్యెస్ట్ కలెక్షన్స్ సాధించిన వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాన్ని హిందీలో రీమేక్ చేయబోతున్న విషయం తెలిసిందే. హిందీ వెర్షన్‌లో అక్షయ్‌కుమార్ కథానాయకుడిగా నటించనున్నారు. అనీష్‌బాజ్మీ దర్శకత్వం వహిస్తారు. హిందీ రీమేక్ ను కూడా అగ్ర నిర్మాత దిల్‌రాజు తెరకెక్కించబోతున్నారు. ఈ సినిమాలో ఇప్పటికే విద్యాబాలన్‌ను ఓ కథానాయికగా ఖరారు చేశారు.మరో నాయికగా రాశీఖన్నాను ఎంపిక చేశారని తెలిసింది. తెలుగులో మీనాక్షి చౌదరి పాత్రలో రాశీఖన్నా కనిపించనుంది. ప్రస్తుతం హిందీలో వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ పంజాబీ సొగసరి మరో భారీ ఆఫర్‌ను దక్కించుకోవడం విశేషం. గత ఏడాది తెలుగులో 'తెలుసుకదా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది రాశీఖన్నా. అయితే ఆ సినిమా బాక్సాఫీస్ ఫలితం నిరాశపరచింది. ఆమె పవన్‌కల్యాణ్ సరసన కథానాయికగా నటించిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' వేసవిలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ సినిమాపై రాశీఖన్నా భారీ అశల్ని పెట్టుకున్నది.



# విశాల్ మూవీ మొగుడు ప్రమో విడుదల

తమిళ నటుడు విశాల్ మరో కొత్త సినిమాతో రాబోతున్నాడు. ఆయన కెరీర్‌లో 36వ చిత్రంగా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి అప్‌డేట్‌ను వెల్లడించింది చిత్రబృందం. ఈ సినిమాకు హిట్ డైరెక్టర్ సుందర్ సి దర్శకత్వం వహించబోతుండగా.. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న నాలుగవ చిత్రమిది. ఈ సినిమాకు తెలుగులో 'మొగుడు' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను ఖరారు చేస్తూ ప్రోమోను విడుదల విడుదల చేసింది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'మగ మహారాజు', 'మదగజరాజా', 'యాక్షన్' సినిమాల తరహాలోనే ఈ సినిమా కూడా భారీ అంచనాలతో రూపొందుతోంది. ఈ సినిమాలో తమన్నా భాటియా హీరోయిన్‌గా నటిస్తుండగా, యోగిబాబు ఒక కీలక పాత్రలో అలరించబోతున్నారు. తాజాగా విడుదలైన ప్రోమో ఫుల్ ఫన్నీగా మరియు మాస్ యాక్షన్ ప్యాక్డ్‌గా ఉంది. ముఖ్యంగా 'మొగుడులా ఉండటం ముఖ్యం కాదు.. మొగుడు మొగుడులా ఉండటమే ముఖ్యం' అంటూ యోగిబాబు చెప్పే డైలాగ్ నవ్వులు పూయిస్తోంది. ఇందులో తమన్నా భర్తను శాసించే భార్యగా కనిపిస్తుంటే, విశాల్ ఇంట్లో పనులు చేసే అమాయకపు భర్తగా నటిస్తూనే.. భార్యకు తెలియకుండా బయట విలన్ల తాట తీసే మాస్ క్యారెక్టర్‌లో అదరగొట్టాడు.




# ఓటిటి నెట్‌ఫ్లిక్స్‌లోకి దురంధర్

బాలీవుడ్‌లో ఎలాంటి భారీ అంచనాలు లేకుండా విడుదలై సంచలన విజయాన్ని నమోదు చేసిన లేటెస్ట్ సెన్సేషన్ 'దురంధర్'. దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో దూసుకెళ్లింది. ఇండియన్ ఆర్మీ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన ఈ యాక్షన్ డ్రామా ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా రూ.1400 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ పాత్రలో నటించి మరోసారి తన స్టార్‌డమ్‌ను నిరూపించుకోగా, సారా అర్జున్ హీరోయిన్‌గా ఆకట్టుకుంది. అలాగే అక్షయ్ ఖన్నా చేసిన స్పెషల్ రోల్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. దురంధర్ మూవీ త్వరలోనే ఓటీటీలో విడుదల కానుంది. ఈ సినిమా ఓటీటీ హక్కులను ప్రముఖ స్ట్రీమింగ్ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం జనవరి 30 నుంచి దురంధర్ సినిమాను నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ వార్త బయటకు రావడంతో థియేటర్లలో చూడలేకపోయిన ప్రేక్షకులతో పాటు, ఇప్పటికే చూసినవాళ్లు కూడా మళ్లీ మళ్లీ చూడాలని ఆసక్తి చూపిస్తున్నారు. ఓటీటీలో ఈ సినిమాకు భారీ డిమాండ్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. థియేటర్ కలెక్షన్లతోనే కాదు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోనూ కొత్త రికార్డ్స్ క్రియేట్ చేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ఈ సినిమాకు సీక్వెల్ కూడా రాబోతున్న విషయం తెలిసిందే. దురంధర్ సీక్వెల్‌ను మార్చి 19న విడుదల చేయనున్నట్టుగా మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు.

